19-06-2025
గురువారం
మల్కాజిగిరి
jayabherinews
JAYABHERIDAILY.COM
ప్రభాత
జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 262 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి

# 4 ఎకరాల వరకు రైతుభరోసా నిధులు జమ



- రైతుభరోసా కోసం మరో 1313.53 కోట్లు విడుదల
- మరో వారంలోగా పూర్తిగా రైతుభరోసా నిధుల జమ
- బిఆర్ఎస్ నాయకులకు మా ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు లేదు
- సాగు సమయానికి రైతుబంధు నిధులు ఎప్పుడూ పడలేదు
- ఒక సందర్భంలో మినహ ప్రతిసారి ఆలస్యంగానే వానాకాలం రైతుబంధు నిధులు
- ఆర్థిక పరిస్థితులు అంతంతమాత్రంగానే ఉన్న రైతులకు ఏ పథకాలను ఆపడం లేదు
- రైతుల సంక్షేమం విషయంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ... మంత్రి తుమ్మల

**జయభేరి, హైదరాబాద్ :**

4 ఎకరాలకు వరకు రైతుభరోసా నిధులు జమ చేసినట్టు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం మరో 1313.53 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. దీంతో మరో 21.89 లక్షల ఎకరాలకు సంబంధించిన 6.33 లక్షల మంది రైతులు లబ్ధిపొందనున్నారని, ఇప్పటి వరకు మొత్తం 5215.26 కోట్లు రైతుభరోసా కోసం విడుదల చేసి, 58.04 మంది రైతులకు సహాయం అందించినట్టు తెలిపారు. 9 రోజుల్లో 9 వేల కోట్లను రైతుల ఖాతాలలో జమ చేస్తానని గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ మేరకు వరుసగా మూడో రోజు రైతు భరోసా నిధులు విడుదల చేసినట్టు తెలిపారు. ఎకరాలతో సంబంధం లేకుండా సాగు యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సహాయాన్ని అందిస్తామని చెప్పారు.

**రైతు భరోసా విషయంలో బిఆర్ఎస్ నాయకులకు ప్రశ్నించే హక్కు లేదుః**

రైతుభరోసా విషయంలో బిఆర్ఎస్ నాయకులకు తమ ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బిఆర్ఎస్ నాయకులు రైతుభరోసా విషయంలో చేస్తున్న మోసపూరిత ప్రకటనలకు మంత్రి తుమ్మల ఈ విధంగా సమాధానం ఇచ్చారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక సందర్భంలో మినహా,

...మిగతాది 2 లో

# ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ తో మంత్రి నారా లోకేష్ భేటీ



**జయభేరి, న్యూఢిల్లీ, జూన్ 18:**

ఏపీ విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. తన పర్యటనలో భాగంగా నారా లోకేష్ భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో సాధించిన విజయాలు, అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మరింత వేగవంతమైన అభివృద్ధికి మీ వంతు సహాయ, సహకారాలను అందించాలని కోరారు.దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని ఉపరాష్ట్రపతికి మంత్రి లోకేష్ తెలిపారు. దీనికి ఉపరాష్ట్రపతి ధన్కర్ స్పందిస్తూ అధునాతన టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై ధన్కర్ వాకబు చేయగా, రూ.64వేల కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించామని, పనులు వేగంగా పూర్తిచేస్తామని లోకేష్ చెప్పారు.ఈనెల 21వతేదీన ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో ప్రధాని నరేంద్రమోడీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమంతో చరిత్ర సృష్టించబోతోందని చెప్పారు. ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశానికి గత 40ఏళ్లలో ఎప్పుడూ గెలవని మంగళగిరిని తాను ఎంచుకున్నానని లోకేష్ చెప్పగా, తాను కూడా తొలిసారి పరిచయం లేని నియోజకవర్గాన్నే ఎంచుకొని పోరాడానని ధన్కర్ అన్నారు.

...మిగతాది 2 లో

# రివర్స్ కౌంటర్ లో చైనా..

- సివిల్ మ్యాటర్ లో దూరి పోలీసులు అరాచకాలు సృష్టిస్తున్నారు
- కాంగ్రెస్ నేత భూమి కబ్జా చేయడం,పోలీసులు ఉల్టా కేసు పెట్టి వేధించడంతోనే బీఆర్ఎస్ నేత కుంటయ్య ఆత్మహత్య
- కుంటయ్య చావుకు కారణమైన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం
- న్యాయపోరాటం చేస్తాం
- కుంటయ్య ఇద్దరు పిల్లల చదువులు,పెళ్లిల్లు చేయడంతో పాటు కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది
- కుంటయ్య కుటుంబసభ్యులను పరామర్శించిన కేటీఆర్



# సెటిల్ మెంట్ లకు అడ్డాగా పోలీస్ స్టేషన్లు

**జయభేరి, హైదరాబాద్ :**

రాజకీయ నాయకులు అంటే అందరూ ఏదోదో ఊహించుకుంటారన్న కేటీఆర్, బయటికి గంభీరంగా కనిపడ్డా లోపల దుఃఖాన్ని దాచుకొని ఓ వైపు ప్రజల కోసం పని చేస్తూ మరోవైపు కుటుంబాన్ని కాపాడుకునే క్రమంలో తీవ్ర ఒత్తిడికి గురవుతారన్నారు.తన భూమిని కాంగ్రెస్ నేత కబ్జా చేయడం, పోలీసులు కూడా ఆయనకే వత్తాసు పలకడంతో కుంటయ్య ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు.విషయం తెలిసిన వెంటనే పార్టీ నేతలను పంపి ఆయనను కాపాడుకునేందుకు శాయ శక్తులా ప్రయత్నించినా సాధ్యం కాలేదన్నారు. పార్టీలో నిబద్ధత కల నాయకుడు, నిఖార్సైన గులాబీ సైనికుడు కుంటయ్య ఇద్దరు పిల్లల చదువులు, వారి పెళ్లిళ్లు , ఇతర సమస్యలు అన్నింటికీ తనదే బాధ్యత అన్నారు కేటీఆర్. కుంటయ్య కుటుంబానికి పార్టీ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని హామి ఇచ్చారు.

ఈరోజు కుంటయ్య కి జరిగింది రేపు మరొకరికి జరగొచ్చన్న కేటీఆర్, ఈ అరాచకాలను ప్రభుత్వం అదుపుచేయాలన్నారు.ఈ ఆపద సమయంలో కుంటయ్య కుటుంబానికి మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు. పెద్దకర్మ జరిగేదాకా పార్టీ జిల్లా నాయకత్వమే అన్ని పనులు దగ్గరుండి చూసుకుంటుందన్నారు. కుంటయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతున్ని కేటీఆర్ ప్రార్థించారు.

కాంగ్రెస్ నాయకులు ఏం చేస్తే అది చేయడాన్నే డ్యూటీగా భావించి పోలీసులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కుంటయ్య చావుకు కారణమైన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఎవరిని వదిలిపట్టమన్నారు. తాము అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ నేతలు ఎవరూ కూడా ఇంత చిల్లర, లేకి పనులు చేయలేదన్నారు. మొన్న ఏసీబీ విచారణ జరుగుతున్నప్పుడు తన కోసం హైదరాబాద్ దాకా వచ్చి ధైర్యం చెప్పిన కుంటయ్య అదే రోజు రాత్రి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసి మనసు కకావికలమైందన్నారు కేటీఆర్




# గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్

**జయభేరి, హైదరాబాద్, జూన్ 18:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ (GSEC) ప్రారంభించారు. ఇది భారతదేశంలో మొదటి సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్. ఆసియాపసిఫిక్ ప్రాంతంలో టోక్యో (Tokyo) తర్వాత రెండవ సెంటర్ కావడం విశేషం. ఈ సేఫ్టీ సెంటర్ సైబర్ సెక్యూరిటీ, ఆన్‌లైన్ భద్రత, AIఆధారిత భద్రతా పరిష్కారాలపై పరిశోధన చేస్తుంది. ఇది తెలంగాణ, భారతదేశ డిజిటల్ భద్రతను పెంపొందించడంతోపాటు, వేలాది యువతకు ఉద్యోగ అవకాశాలు రానున్నాయని.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి ఈ ప్రాజెక్ట్‌ను హైదరాబాద్‌కు తేవడంలో కీలక పాత్ర పోషించారు. ఈ కేంద్రం భారతదేశానికి సంబంధించిన సైబర్ సెక్యూరిటీ సవాళ్లకు పరిష్కారాలను అందిస్తుంది. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి భద్రతా హబ్‌గా తీర్చిదిద్దుతుందని తెలంగాణ ప్రభుత్వం ఆశిస్తోంది. రేవంత్ రెడ్డి గూగుల్‌తో ఈ భాగస్వామ్యం తెలంగాణ యువతకు, ఇంజనీర్‌లకు, భద్రతా నిపుణులకు విశేష అవకాశాలను కల్పిస్తుందని చెప్పారు.సైబర్ భద్రత, ఆన్‌లైన్ సెక్యూరిటీ: ఈ కేంద్రం సైబర్ సెక్యూరిటీ, ఆన్‌లైన్ భద్రత, AIఆధారిత భద్రతా పరిష్కారాలపై పరిశోధన చేస్తుంది. ఇది భారతదేశం, తెలంగాణకు అవసరమైన సైబర్ భద్రతా సవాళ్లకు పరిష్కారాలను అందిస్తుంది. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి భద్రతా హబ్‌గా మార్చడంలో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ కీలక

...మిగతాది 2 లో



# అక్షరాల రూ.4,091 కోట్లు..

## విమానం ఖరీదు కంటే రెండున్నర రేట్లు అదనంగా..

అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం ఎన్నో కుటుంబాలను తీవ్ర విషాదంలోకి నెట్టింది.. ఈ ప్రమాదంలో ఈ ప్రమాదంలో 279 మంది ప్రాణాలు కోల్పోయారు. జూన్ 12న 242 మందితో లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా AI171 విమానం టేకాఫ్ అయిన కొన్ని నిమిషాలకే కూలిపోయింది.. విమానంలో ఉన్న ఒకరు తప్ప మిగిలిన వారందరూ మరణించారు.. అంతేకాకుండా.. హాస్టల్ భవనంపై కూలడంతో దాదాపు 38 మంది మెడికోలు మరణించారు. మరణించిన వారిలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా ఉన్నారు..

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## 4 ఎకరాల వరకు రైతుభరోసా నిధులు జమ

వానాకాలం రైతుబంధు సహాయం ఎప్పుడు సాగు కాలానికి ముందుగా ఇవ్వలేక పోయిందని, ప్రతిసారి ఆలస్యంగానే రైతుబంధు నిధులు రైతుల ఖాతాలలోకి జమ చేసారని, అదికూడా 10వ నెల వరకు కొనసాగేదని అన్నారు. అంతేకాకుండా ఏ ఒక్క సందర్భంలో కూడా 3 రోజుల్లోనే 5 వేల కోట్లకు పైగా రైతుబంధు కోసం ఖర్చు పెట్టిన దాఖలాలు లేవని మంత్రి పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అనాలోచిత పాలనతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నా, మా ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం దేశానికే ఆదర్శంగా 2 లక్షల లోపు రైతు రుణమాఫి పథకాన్ని పూర్తిచేసి చూపించామన్నారు. అంతేకాకుండా రైతుభరోసా పథకం కింద ఎకరాకు 5 వేల నుండి 6 వేలకు పెట్టుబడి సహాయాన్ని పెంచి, రైతులకు అందచేస్తున్నామన్నారు. ఎన్నికలకు ముందే ఇవ్వాల్సిన యాసంగికి సంబంధించిన రైతుబంధు నిధులను ఇవ్వకుండా గత ప్రభుత్వం వదిలేస్తే, మేము అధికారంలోకి రాగానే వాటిని కూడా చెల్లించామని అన్నారు. రైతుల సంక్షేమం కోసం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే దాదాపు 77000 కోట్లు రైతు సంక్షేమం కోసం ఖర్చు పెట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, అలాంటి ప్రభుత్వాన్ని విమర్శించడం మానుకోవాలని హితవు పలికారు. గౌరవ సీఎం గారు ఇచ్చిన హామీ మేరకు వానాకాలం రైతుభరోసా నిధులు జమ చేస్తున్నామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్న కూడా 9 రోజులలో రైతుభరోసా సహాయాన్ని పూర్తి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతుల సంక్షేమం కోసం మా ప్రభుత్వం కట్టుబడి ఉందనేందుకు ఇదొక ఉదాహరణ అని ఆయన అన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు ఆత్మ విమర్శ చేసుకొని మా ప్రభుత్వంపై విమర్శలు మానుకోవాలని, లేదంటే తెలంగాణ రైతాంగం ఎప్పటికి క్షమించరని హెచ్చరించారు.

ఎలాంటి పరిస్థితులలోనైనా తెలంగాణ రైతాంగం కోసం మా ప్రభుత్వం నిలబడుతుందని, వారి సంక్షేమమే మా ప్రభుత్వం తొలి ప్రాధాన్యమని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు.

## గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్

పాత్ర పోషిస్తుంది. ఈ కేంద్రం వల్ల యువతకు, ఇంజనీర్‌లకు, భద్రతా నిపుణులకు వేలాది ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయి. తెలంగాణ రాష్ట్రంలో డిజిటల్ భద్రత, సాంకేతిక వికాసం, ఇన్నోవేషన్‌లను పెంపొందిస్తుంది. గూగుల్‌తో భాగస్వామ్యం వల్ల తెలంగాణకు ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానం మరియు మార్కెట్ ఎక్స్పోజర్ లభిస్తుంది గూగుల్ ప్రారంభించినప్పటి నుంచి ప్రపంచం మారిపోయింది. నేడు, మన జీవితాలు పూర్తిగా డిజిటల్ మారాయి. మనం గోప్యత, భద్రత గురించి నేడు ఆందోళన చెందుతున్నాం. మన ఆర్థిక వ్యవస్థ, మన ప్రభుత్వం, మన జీవితాలు డిజిటల్ గా మారాయి. డిజిటల్ సురక్షితంగా ఉంటే, మనం మరింత అభివృద్ధి చెందుతాం. అధునాతన సైబర్ సెక్యూరిటీ , భద్రతా పరిష్కారాల కోసం గూగుల్ ఈ సైబర్‌సెక్యూరిటీ హబ్‌ను ఉపయోగిస్తున్నందుకు గర్వంగా ఉంది. ఇది నైపుణ్య అభివృద్ధి పై దృష్టి పెడుతుంది. ఉపాధిని సృష్టించడం తో పాటు దేశం సైబర్ భద్రతా సామర్థ్యాన్ని పెంచుతుంది. చెడు చేయవద్దన్నది గూగుల్ సంస్థ సిద్ధాంతం ..ఈ విధానాన్ని నేను ఇష్టపడుతున్నాను.

**ఇదే తెలంగాణ రైజింగ్**

గూగుల్ లాగా, నా ప్రభుత్వం కూడా మంచిని మాత్రమే చేస్తుందని నమ్ముతున్నాను. ఈ విధానం వల్ల ప్రయోజనాలు కొంత నెమ్మదిగా కనిపిస్తాయి.. అయితే మనం దీర్ఘకాలికంగా దృష్టి పెట్టి పని చేయాలి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంస్థలు ఉత్తమ పెట్టుబడి అనుకూల రాష్ట్రం కోసం శోధిస్తే దానికి సమాధానం తెలంగాణ అని వస్తుంది. మీకు సెర్చ్ లో మొదటి లింక్ హైదరాబాద్ వస్తుంది. దీనిని మేము తెలంగాణ రైజింగ్ అని పిలుస్తాము.

**1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ వైపు అడుగులు**

2035 నాటికి తెలంగాణను $1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలనుకుంటున్నాం. మేము 1 కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనుకుంటున్నాం. గూగుల్ ఆఫీస్ పక్క ని రెండున్నర ఎకరాల్లో స్వయం సహాయక సంఘాల మహిళ ల కోసం స్టాల్స్ ఏర్పాటు చేశా మేము మా రైతులను సంపన్నులుగా తయారు చేయడంతో పాటు సంతోషంగా ఉంచాలనుకుంటున్నాం. మా యువతలో నైపుణ్యాలు పెంచడంతో పాటు వారికి ఉపాధి కల్పించాలనుకుంటున్నాం. వీటన్నిటికీ, నాకు మీ మద్దతు అవసరం. తెలంగాణ రైజింగ్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా కావాలని కోరుకుంటున్న. గూగుల్ , హైదరాబాద్ పాత స్నేహితులు. 2007లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గూగుల్ తన మొదటి కార్యాలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేసింది. దాదాపు 7,000 మంది గూగుల్ ఉద్యోగులు నేడు హైదరాబాద్‌ను తమ ఇల్లుగా భావిస్తున్నారు. విద్య, భద్రత, మ్యాప్‌లు, ట్రాఫిక్, స్టార్టప్‌లు, ఆరోగ్యం ఇలా అనేక రంగాలలో గూగుల్ తో కలిసి మేం పనిచేస్తున్నాం. గూగుల్ ఒక వినూత్న సంస్థ, మాది ఒక వినూత్న ప్రభుత్వం. మా ప్రభుత్వం ఇటీవల హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించాం.

GHMC కూడా వివిధ పనుల కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమిస్తుంది. నాణ్యమైన విద్య మా లక్ష్యం.. ఇందుకోసం యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను తీసుకువస్తున్నాం. తెలంగాణ లో ప్రతి సంవత్సరం 1.10 లక్షల ఇంజనీర్స్ కాలేజ్ ల నుంచి వస్తున్నారు. చాలా మంది విద్యార్థులకు నైపుణ్యం ఉండడం లేదు. విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు కోసం ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. పబ్లిక్,ప్రైవేట్ భాగస్వామ్యం లో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నా అందరికీ ఆరోగ్యం మా లక్ష్యం. ఇవే నా ప్రధాన ఆవిష్కరణలు.. గూగుల్ లాగానే, నా ప్రభుత్వంలో భాగస్వాములైన మహిళలు, యువత, రైతులు, పేదలు, మధ్యతరగతి, సీనియర్ సిటిజన్లు, పిల్లలకు ఉన్నతమైన జీవన ప్రమాణాలు కల్పించాలని కోరుకుంటున్నాం. హైదరాబాద్ లో మీ కొత్త సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేసినందుకు మరోసారి అభినందిస్తున్నాను. మేం గర్వపడేలా మీరు పనిచేస్తారని నమ్మకం ఉందన్నారు' సీఎం రేవంత్ రెడ్డి.

## ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ తో మంత్రి నారా లోకేష్ భేటీ

ఈ సందర్భంగా 226 రోజులపాటు 3,132 కి.మీ.ల మేర తాను చేసిన పాదయాత్రలో ఎదురైన అనుభవాలను కళ్లకుకడుతూ రూపొందించిన యువగళం పుస్తకాన్ని ఉపరాష్ట్రపతికి అందజేశారు. పాదయాత్ర ద్వారా ఎపి ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్ ను ఉపరాష్ట్రపతి ధన్కర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు లావు కృష్ణదేవరాయలు, కేశినేని చిన్ని, పెమ్మసాని చంద్రశేఖర్, బస్తిపాటి నాగరాజు, మాగుంట శ్రీనివాసుల రెడ్డి, సానా సతీష్, శబరి పాల్గొన్నారు.

## అక్షరాల రూ.4,091 కోట్లు..

అయితే.. ఈ అత్యంత ఘోరమైన విమాన ప్రమాదం.. మొత్తం ఏవియేషన్ ఇన్సూరెన్స్ పరిశ్రమనే షాక్‌లోకి నెట్టింది. ఎందుకంటే.. ఇది దేశంలోనే అత్యంత ఖరీదైన క్లెయిమ్‌లలో ఒకటి.. నాన్ లైఫ్ ఇన్స్యూరెన్స్ దిగ్గజం జనరల్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మొత్తం క్లెయిమ్ లు 475 మిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. అంటే.. భారత కరెన్సీలో సుమారు రూ.4,091 కోట్లు.. దేశంలో అత్యధిక ఎయిర్ బీమా క్లెయిమ్ ఇదే కావొచ్చని అంటున్నారు నిపుణులు..

విమానం బీమాతో పాటు.. ప్రయాణికులు కొనుగోలు చేసిన వ్యక్తిగత ప్రమాద బీమాలు, క్రెడిట్ కార్డ్ బీమాలు, ఓవర్సీస్ ట్రావెల్ బీమాలు, ప్రధాన్ మంత్రి సురక్షా బీమా యోజన లాంటి పథకాలు కూడా ఈ మొత్తం క్లెయిమ్‌లలో భాగంగా ఉంటాయని జనరల్ ఇన్స్యూరెన్స్ సీఎండీ రామస్వామి నారాయణన్ తెలిపారు. తాము వేసిన అంచనాల ప్రకారం.. విమాన నష్టం సుమారు 125 మిలియన్ డాలర్లు సుమారు రూ. వెయ్యి కోట్లు ఉంటుందని రామస్వామి నారాయణన్ తెలిపారు. ప్రయాణికుల బాధ్యత, థర్డ్ పార్టీ బాధ్యత, అమల్లో ఉన్న ఇతర వ్యక్తిగత ప్రమాద ఇన్సూరెన్స్‌లు, ట్రావెల్ పాలసీల కారణంగా వచ్చే బాధ్యత క్లెయిమ్‌లు 350 మిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.3 వేల కోట్లు అవుతాయని రామస్వామి నారాయణన్ వెల్లడించారు.

# రివర్స్ కౌంటర్ లో చైనా..

శేషాచలం అడవుల్లోని ఎర్రచందనం ఎలాగో, ఆంధ్రా ఒడిశా బోర్డర్ విశాఖ ప్రాంతంలో పండే గంజాయి ఎలాగో.. చైనా భూభాగంలోని అరుదైన లోహాలు కూడా అలాగ. అలాంటి అరుదైన చైనా లోహాల ఎగుమతులు ఆగిపోతే. అదే ప్రస్తుతం ఈ ప్రపంచాన్ని ఆందోళన పరుస్తోంది.



ఎర్త్ మేగ్నట్ ఎగుమతులపై చైనా ఆంక్షలు. అరుదైన ఎర్త్‌మాగ్నెట్ ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించింది. దీంతో ఒక సప్లయ్ చైన్ కి అంతరాయం కలుగుతోంది. ఈ ఆంక్షల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఎలక్ట్రిక్ వాహనాలు, రక్షణ రంగంలోని పలు కీలక పరిశ్రమలను ఇవి ప్రభావితం చేసేలా తెలుస్తోంది. అమెరికా, భారత్, జపాన్ వంటి దేశాల్లో ఈ అరుదైన లోహాలపై ఆధారపడి నడుస్తున్న పరిశ్రమలు చాలానే ఉన్నాయి. ఇప్పుడీ లోహాల సరఫరా నిలిచి పోతే పరిస్థితి ఏంటన్నది ఎవ్వరికీ అర్థం కావడం లేదు. వీటి ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణ జరుగుతోంది. కానీ అది అంత తేలిగ్గా సాధ్యపడుతుందా? ప్రపంచ దేశాలన్నిటికీ ఈ అరుదైన లోహం 90 శాతం మేర సప్లయ్ అవుతోంది చైనా నుంచే. కార్లు, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్స్, వెపన్స్ తయారీ వరకూ అన్ని కంపెనీలకూ చైనా సరఫరా చేసే ఈ అరుదైన లోహమే దిక్కు. అందుకే భారత్ లో వాహన ప్రియులను ఆకట్టుకుంటోన్న స్విఫ్ట్ ప్రొడక్షన్ ఆపేస్తున్నామంటోంది సుజుకి.. స్పెషల్ లైసెన్స్ ఉన్న కంపెనీలకే ఎగుమతులు. ఇకపై స్పెషల్ లైసెన్స్ ఉన్న కంపెనీలకు మాత్రమే ఎగుమతులు చేసేలా చైనా ప్లాన్ చేస్తోంది. కొత్త విధానం రూపొందించే వరకూ ఈ మేగ్నెట్ల ఎగుమతి నిలిపేసింది డ్రాగన్ దేశం. ఏప్రిల్ 2 నుంచే ఈ నిషేధం అమల్లో ఉందని అంటోంది న్యూయార్క్ టైమ్స్. ఇప్పటికే చైనాలోని అనేక పోర్టుల దగ్గర ఈ ముడి పదార్థాల షిప్మెంట్లు ఆగిపోయినట్టు తెలుస్తోంది. చైనా ఈ లోహాలు, మేగ్నెట్లను ఆపేస్తే.. అమెరికాలోని చాలా కంపెనీలకు కష్టకాలం తప్పదు. అమెరికన్ డిఫెన్స్ మినిస్ట్రీతో కాంట్రాక్టులు కుదుర్చుకుని వెపన్స్ తయారు చేస్తోన్న లాఖీడ్ మార్టిన్ తో పాటు టెస్లా, యాపిల్ వంటి కంపెనీలపై నా తీవ్ర ప్రభావం చూపుతుంది. లాఖీడ్ మార్టిన్ తో పాటు టెస్లా, యాపిల్ పై తీవ్ర ప్రభావం. భూమిలోంచి తవ్వి తీసే అరుదైన మూలకాలు, లోహాలతో పాటు మాగ్నెట్ల ఉత్పత్తిలో చైనా ఎప్పటి నుంచో ఫస్ట్ ప్లేస్ లో ఉంటోంది. ఇక్కడి నుంచే వివిధ రంగాలకు అవసరమయ్యే లోహాలు సరఫరా అవుతున్నాయి. మయన్మార్, లావోస్ నుంచి కూడా ఇవి సరఫరా అవుతున్నా.. ఆ సప్లై చైన్ లోనూ చైనా పాత్ర ఎంతో కీలకం. దీంతో ఈ అరుదైన మూలకాలు, లోహాల కోసం ప్రపంచ దేశాలన్నీ డ్రాగన్ కంట్రీపై ఆధారపడక తప్పని స్థితి. చైనా నుంచి 17 అరుదైన మూలకాల సరఫరా. చైనా నుంచి సప్లై జరిగే 17 అరుదైన మూలకాలను ఎలక్ట్రిక్ కార్లు, మోటార్లు, డ్రోన్లు, రోబోలు, జెట్ ఇంజిన్లు, లేజర్ పరికరాలు, కార్ల హెడ్ లైట్లు, స్పార్క్ ప్లగ్ లు, కెపాసిటర్లు, కంప్యూటర్ చిప్ లు, ఏఐ సర్వర్లు, స్మార్ట్ ఫోన్ల తయారీలోనూ ఈ లోహాలు,

**అమెరికాలో ఒకే ఒక్క అరుదైన లోహాల గని. అమెరికాలో కూడా ఇలాంటి లోహాల గనులున్నాయి. కానీ అది ఒకే ఒక్కటిగా ఉంది. దాన్నుంచి తీసే ముడి సరుకులు.. అక్కడి అవసరాలను తీర్చేలా లేదు. అందుకే ఇంత యద్ధంలోనూ ఉక్రెయిన్ తో యూఎస్ భారీ మినరల్ డీల్ కుదుర్చుకుంది. ఉక్రెయిన్ కాబట్టి దానికంటూ నాటో బలగాలతో పనుంది కాబట్టి.. ఒప్పకుంది.**

మూలకాలతో పాటు మేగ్నెట్లను వాడుతుంటారు. సమారియం, గాడోలినియం, టెర్బియం డిస్‌ప్రోసియం. చైనా సప్లై చేసే ఈ లోహాల్లో సమారియం, గాడోలినియం, టెర్బియం, డిస్‌ప్రోసియం, లుటేటియం, స్కాండియం, ఎట్రియం వంటి కీలక మూలకాల ఎగుమతులు ఎప్పుడు నిలిచిపోతాయో.. ఎన్నో రంగాలకిది భారీగా షాకిచ్చేలా తెలుస్తోంది. అమెరికాలో ఒకే ఒక్క అరుదైన లోహాల గని. అమెరికాలో కూడా ఇలాంటి లోహాల గనులున్నాయి. కానీ అది ఒకే ఒక్కటిగా ఉంది. దాన్నుంచి తీసే ముడి సరుకులు.. అక్కడి అవసరాలను తీర్చేలా లేదు. అందుకే ఇంత యద్ధంలోనూ ఉక్రెయిన్ తో యూఎస్ భారీ మినరల్ డీల్ కుదుర్చుకుంది. ఉక్రెయిన్ కాబట్టి దానికంటూ నాటో బలగాలతో పనుంది కాబట్టి.. ఒప్పుకుంది. అదే చైనాకు అలాంటి అవసరమే లేదు. మరి డ్రాగన్ని ఎలా దారికి తేవాన్నది అతి పెద్ద టాస్క్ గా మారింది ట్రంప్ సర్కార్ కి. ఇరవై నాలుగు గంటలూ ఇతర దేశాలపై ఆధారపడ్డమేనా? అంత పెద్ద అమెరికా భూభాగంలో అరుదైన ఖనిజాలు ఎందుకు లేవు? ఉన్నా వాటి తవ్వకాలకు అక్కడొస్తున్న తలనొప్పులేంటి? ఇరవై నాలుగు గంటలూ ఇతర దేశాలపై ఆధారపడ్డమేనా? ఇటు సర్వీస్ పరంగా చూస్తే భారత్, ప్రొడక్షన్ పరంగా చూస్తే చైనా, చాకిరీ పరంగా చూస్తూ ఆఫ్రికా, పుద్దు పరంగా చూస్తే మెక్సికో.. మార్కెట్ పరంగా చూస్తే రకరకాల దేశాలు.. ఏంటీ అమెరికా దుస్థితి? అమెరికా చైనా గొడవ ఈనాటిది కాదు. కేవలం ట్రంపు సుంకాలే కారణం కాదు. అధునాతన చిప్ ల అమ్మకాలను నిషేధించేలా గత బైడెన్ గవర్నమెంట్ లోనూ డెసిషన్ తీస్కుంది చైనా. గాలియం, జెర్మేనియం, యాంటీమోని వంటి సూపర్ హార్డ్ ఖనిజాల అమ్మకాలపై నిషేధం విధించింది డ్రాగన్ కంట్రీ. అరుదైన లోహాలకు రక్షణ రంగానికి లింకు. ఇప్పుడు చైనా లోహాల నిలిపివేత ద్వారా వచ్చే చిక్కేంటంటే.. రక్షణ రంగంలో వీటి పాత్ర పెద్ద ఎత్తున ఉంటుంది. ఆయుధ తయారీలో ఈ లోహాలనే వాడాల్సి ఉంటుంది. మరి అమెరికాలో ఇలాంటి అరుదైన లోహాలుండవా? అని చూస్తే.. ఉంటాయి కానీ.. ఇక్కడి చట్టాలు, ప్రభుత్వ విధానాల కారణంగా తవ్వకాలు కష్టతరం అవుతోంది. ఇదే అదనుగా భావించిన చైనా చెలరేగిపోతోంది. అంత పెద్ద అమెరికాను అన్నిటికీ తనపై ఆధారపడేలా చేసి ఆడిస్తోంది. దీన్నే కట్టడి చేయాలంటారు ట్రంప్. కానీ అది చూస్తే ఏదో ఒక విధంగా సాధ్యం కాని దుస్థితి. ఎన్నో విషయాల్లో అతి పెద్ద డిపెండెంట్. ప్రపంచ ఖనిజ ఉత్పత్తిలో.. చైనా ఆధిపత్యానికి గండి కొట్టాలంటే.. గనుల తవ్వకాల్లో ఆదేశ విధానాలను పునః పరిశీలించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకూ అమెరికా ఎన్నో విషయాల్లో అతి పెద్ద డిపెండెంట్. అక్కడేదీ ఒరిజినల్ అమెరికన్ మేడ్ ఉండదు. పెట్రోల్ నుంచి పిన్నీసు వరకూ ప్రతిదీ ఇతరులపై ఆధారపడక తప్పదు. దీంతో సర్వీస్ సెక్టార్లో భారత్, ప్రొడక్షన్లో చైనాను మించి పోవడం ఈ దేశానికి సాధ్యపడటం లేదు. దానికి తోడు ఇక్కడి ఖనిజ వనరులను తవ్వడానికి అనుమతించదు అమెరికన్ అధికార యంత్రాంగం. యూఎస్ జియోలాజికల్ సర్వే ప్రకారం చైనా ప్రస్తుతం అమెరికా జర్మేనియం అవసరాల్లో 54 శాతం మేర అందిస్తుంది. ఇక సెమికండక్టర్లలో వాడే గాలియంను 1987 నుంచి యూఎస్ లో తవ్వడం లేదు. జపాన్, జర్మనీ, చైనా నుంచి దిగుమతి చేసుకుంటోంది. చిన్నమొత్తంలో ఇక్కడ ఖనిజ లోహాలున్నా వాటిని కావాలనే తవ్వనివ్వడం లేదు. పర్యావరణ పరంగా మన దేశం బాగుండాలన్న కోణంలో అన్నిటికీ ఇతరుల మీద ఆధారపడ్డమే అధికం. పర్యావరణ పరంగా అనేక ఆంక్షలు విధించే అమెరికా. బేసిగ్గా అమెరికన్ సైకాలజీ ఎలాంటిదంటే.. ఆ దేశ పౌరులకు అన్నీ సమయానికి అందజేయడమే. ఇదే ఆ దేశ పరిపాలన ముఖ్య ఉద్దేశం. అందుకే యూఎస్ తన దగ్గరున్న ఆయుధాలతో పెద్దన్న పాత్ర పోషిస్తూ.. నయానా భయానా ఇతర దేశాల నుంచి తమకు కావల్సిన అవసరాలను తీర్చుకుంటుంది. ఇంపోర్ట్ పైనే ఎక్కువ ఫోకస్ పెడుతుంది. ఒక రకంగా చెబితే.. తమ దేశం మాత్రం పర్యావరణ పరంగా పుష్కలంగా ఉండాలి. తమకు కావల్సిన వస్తువులు ఇతర దేశాలు ఏమైపోయినా.. తవ్వేసి.. లాక్కోవాలి. ఇదే బేసిక్ అమెరికన్ థియరీ. వెస్ట్ వర్జీనియాలోని పాత బొగ్గు గని, నార్త్ డకోటాలోని లిగ్నైట్ గని.. అప్పటికీ అమెరికాలో కొన్ని సంస్థలు.. ఖనిజాలను వెలికితీసే మార్గాలను అన్వేషిస్తున్నాయి. ఉదాహరణకు వెస్ట్ వర్జీనియాలోని పాత బొగ్గు గని, నార్త్ డకోటాలోని లిగ్నైట్ వంటి మూలకాలను తవ్వడానికి ట్రై చేస్తున్నారు. ఇడాహోలో యాంటిమోనీ గనిని సైతం ఇలాగే తవ్వే యత్నం చేస్తున్నారు. ఇందుకుగానూ రక్షణ శాఖ నుంచి 5 లక్షల డాలర్ల గ్రాంటును తీసుకుందీ కంపెనీ. ప్రస్తుతం ఈ యాంటిమోనీ సరఫరా.. 90 శాతం వరకూ చైనా, రష్యా, తజకిస్తాన్ దేశాల నుంచే జరుగుతోంది. తవ్వకాలు తిరిగి ప్రారంభించిన అమెరికా. చైనాను ఎలాగైనా సరే దారికి తేవడంలో భాగంగా ట్రంప్ రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో అది బెడిసి కొడుతోంది. ట్రంప్ డెసిషన్స్ కారణంగా.. మస్క్ లాంటి అమెరికన్ బిజినెస్ మెన్ కి తీవ్ర ఇబ్బందికరంగా మారుతోంది. ఏ విభాగంలో చూసినా అమెరికా కన్నా బలమైన దేశం చైనానే. ఇటు జనాభా పరంగా, అటు ఆర్థికంగా, ఖనిజాల పరంగా.. చైనాను ఢీ కొట్టి ముందుకెళ్లడం యూఎస్ కి సాధ్యం కాదు. కానీ అమెరికన్ బ్లడ్ గ్రూప్ లో అలా తలొంచుకుని కూర్చోవడమే తెలీదు. ఏదో ఒక రకంగా దారికి తెచ్చుకోవడంలో అనుక్షణం పావులు కదుపుతూనే ఉంటుంది యూఎస్ అడ్మినిస్ట్రేషన్. ఇక్కడ ట్రంప్, బైడెన్ తేడా లేదు. అధ్యక్షుడు ఎవరైనా.. సరే ఇదే తరహా పాలన కొనసాగుతుంది. అదంత తేలిగ్గా ఒప్పుకోని అమెరికా. ఇరుగు పొరుగున ఉన్న కెనెడా, మెక్సికోలతోనే యూఎస్ ఎడమొహం పెడమొహంగా ఉంటోంది. 25 శాతం సుంకాల దెబ్బకు కెనడియన్లు అమెరికాలో అడుగు పెట్టకూడదంటూ ఒట్టేసుకున్నారు. దీంతో అమెరికన్ టూరిజం పడకేసింది. మెక్సికన్లు దేశంలోకి చొరబడకుండా ఉండేలా.. గోడ కడతానంటారు ట్రంప్. ఒక వేళ అలాంటిదే జరిగితే అమెరికాలోని పారిశుధ్యం ముక్కుపుటాలను అదరగొడుతుంది. అంతేనా రుచికరమైన వంటలకు కూడా అలమటించాల్సి వస్తుంది. ఒక పక్క చూస్తే మేక్ అమెరికా గ్రేట్ అగైన్ అంటోన్న ట్రంప్ ఉద్దేశమేంటి? ఇతరులను తమ దేశానికి రానివ్వకుండా చేసి.. వారు చేసే పనులు స్థానిక అమెరికన్లు దక్కించుకోవాలనే. కానీ ఇప్పటికే ప్రపంచ భోగాలన్నిటినీ అప్పనంగా అనుభవించిన అమెరికన్లు.. కాయకష్టం చేసి తమకు అవసరమయ్యే ఉత్పత్తుల తయారీ సాధ్యమయ్యే పనేనా? అన్నదొక ప్రశ్న. ఖనిజ యుద్ధంగా మారనున్న వాణిజ్య యుద్ధం. చైనాను ఎలాగైనా సరే బీట్ చేయాలని భావించింది యూఎస్.. ఆ దేశ ఆధిపత్యాన్ని సహించేది లేదంటూ తెగేసి చెబుతోంది.. యూరోపియన్ కంట్రీస్ తో కలసి ట్రంప్ చేస్తోన్న ఈ వాణిజ్య యుద్ధం ఇప్పుడు ఖనిజ యుద్ధంగానూ మారుతోంది.

## ఏపీలో ఫోన్ ట్యాపింగ్ ప్రకంపనలు



✍ **జయభేరి, విజయవాడ, జూన్ 18 :**

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసుతో ఏపీకి లింక్స్ ఉన్నట్టు బయటపడింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు ఈ కేసు హాట్ హాట్ టాపిక్ అయింది. తన ఫోన్ ట్యాప్ చేశారని ప్రస్తుత ఏపీ కాంగ్రెస్ నేత, మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తె షర్మిల ఆరోపణలు చేశారు. తన ఫోన్ ట్యాప్ కావడం వెనుక జగనన్న హస్తం ఉన్నట్లు తెలిపారు. షర్మిలను మాత్రమే కాదు... సినిమా ఇండస్ట్రీలోని పవన్ కళ్యాణ్ సన్నిహితులను సైతం టార్గెట్ చేస్తూ ఫోన్ ట్యాపింగ్ జరిగిందని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. తెలుగు సినిమా ఇండస్ట్రీలో పవన్ కళ్యాణ్ సన్నిహితులు ఎవరు? అని ప్రశ్నిస్తే... నలుగురైదుగురు కనిపిస్తారు. వాళ్ళ పేర్లు మాత్రమే వినపడతాయి. రెండు నుంచి ఐదో స్థానం వరకు పలువురు పేర్లు కిందకి పైకి మారొచ్చు. కానీ ఒక్కరి పేరు మాత్రం ఎవరిని అడిగినా మొదటి స్థానంలో ఉంటుంది. పవన్ ఆప్త మిత్రుడిగా అందరికీ తెలిసిన ఆ దర్శకుడు ఫోన్ ట్యాప్ చేశారని తెలుస్తోంది. రాజకీయాలలో ఆయన ఎప్పుడూ క్రియాశీలకంగా వ్యవహరించినది లేదు. రాజకీయ నాయకులతో ఆయన మాట్లాడినది కూడా లేదు. పవన్ సన్నిహితులు కావడం వల్ల... జనసేనానికి సలహాలు ఇస్తున్నారనే అనుమానంతో ఆయన ఫోన్ ట్యాప్ చేశారని టాక్. పవన్ కళ్యాణ్ కుటుంబం అంతా ఇండస్ట్రీలో ఉంది. ఆయన పిల్లలు చిన్న వాళ్ళు. ఇంకా ఇండస్ట్రీలో ఎంటర్ కాలేదు. అయితే... మెగాస్టార్ చిరంజీవి, మెగా బ్రదర్ నాగబాబు సహా వాళ్ల పిల్లలు రామ్ చరణ్, వరుణ్ తేజ్, సుస్మిత, నిహారిక టాలీవుడ్ ఇండస్ట్రీలో ఉన్నారు. మెగా మేనల్లుడు సాయి దుర్గా తేజ్ పొలిటికల్ ట్వీట్స్ కూడా చేశారు. వాళ్ల ఫోన్స్ కూడా ట్యాప్ చేశారని టాక్. పవన్ కుటుంబ సభ్యులను సైతం వదల్లేదట. జనసేన పార్టీ స్థాపించిన పదేళ్ల తర్వాత పవన్ కళ్యాణ్, ఆయన పార్టీ విజయ పథంలోకి వచ్చింది. అధికారంలో లేని సమయంలో నిర్వహించిన రాజకీయ సభలో పవన్ పదేపదే ప్రస్తావించిన అంశం ఒకటి... పార్టీని నడపడం కోసం డబ్బులు అవసరమని, అందుకోసం సినిమాలు చేయక తప్పదని! పవన్ ఆర్థిక మూలాల మీద దెబ్బ కొట్టడం కోసం ఆయనతో సినిమాలు తీసిన నిర్మాతలను టార్గెట్ చేశారట. ఆ సమయంలో పవన్ హీరోగా నటించిన సినిమాల మీద ఏపీలోని ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. పవన్‌తో సినిమాలు నిర్మించిన, ఆయా సినిమాలు నిర్మించడం ద్వారా పవన్ పార్టీకి పరోక్షంగా ఆర్థిక సహకారం అందించిన నిర్మాతలను టార్గెట్ చేస్తూ ఫోన్ ట్యాపింగ్ జరిగింది. ముఖ్యంగా పవన్ రీ ఎంట్రీ ఇచ్చిన సినిమా నిర్మాత తెలంగాణ వాసి అయినప్పటికీ... ఆయన ఫోన్ ట్యాప్ చేశారు. అటు ఏపీ ప్రభుత్వం, ఇటు తెలంగాణ ప్రభుత్వం... రెండిటిలోని పెద్దలు అతడిని టార్గెట్ చేశారట. పవన్ సన్నిహిత మిత్రుడైన దర్శకుడితో పాటు ఆయన కుటుంబ సభ్యులు, నిర్మాతలు మాత్రమే కాదు... సినిమా ఇండస్ట్రీలో కొంతమంది హీరోయిన్లు సైతం ఫోన్ ట్యాపింగ్ బాధితులే. అప్పట్లో ఏపీలో అధికారంలో ఉన్న వైయస్ జగన్మోహన్ రెడ్డి స్నేహం కోసం సినిమా ఇండస్ట్రీలో పవన్ సన్నిహితులను టార్గెట్ చేస్తూ అప్పటి తెలంగాణ ప్రభుత్వం ట్యాపింగ్‌కి పాల్పడితే... వాళ్లతో పాటు కొంత మంది హీరోయిన్ల ఫోనులు సైతం ట్యాప్ చేశారు. ఇప్పుడు వాళ్ళందరి పేర్లు బయటకు రాకుండా గోప్యంగా ఉంచుతున్నప్పటికీ... ఎవరెవరి ఫోనులు ట్యాప్ అయ్యాయనేది ఫిలిం ఇండస్ట్రీలో కొందరికి తెలుసు. అప్పటి జగన్ ప్రభుత్వం తమను మళ్ళీ అధికారంలోకి రాకుండా చేయడంలో పవన్ క్రియాశీలక పాత్ర పోషిస్తారని విషయాన్ని గుర్తించడం వల్ల ఇదంతా జరిగింది..

# వాసాలమర్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం



**జయభేరి, తుర్కపల్లి, జూన్ 18 :**

వాసాల మర్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం వాసాల మర్రి గ్రామానికి నేడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వస్తున్న సందర్భంగా సభ స్థలాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాజీ సీఎం పాసాలమర్రిని దత్తత తీసుకొని బంగారు వాసాలమర్రి చేస్తానని చెప్పి అన్ని ఇండ్లను కూలగొట్టి 450 ఇండ్లు సాంక్షన్ చేసి పత్రాలకే పరిమితమైందని ,ఒక్క ఇండ్లు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. గ్రామంలో ఇల్లు కూలిపోయిన వారికి అందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని తెలిపారు. సుమారు 250 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను నేడు మంత్రి చేతుల మీదుగా అందజేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం మాటలకు పరిమితమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక పోతున్నారని అన్నారు. తిరుమలాపూర్ లో నిర్వహించిన ముఖ్యమంత్రి సభ విజయవంతం కావడంతో 1500 కోట్లతో శంకుస్థాపనలు చేసిన అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆడలేక మద్దెల బాగాలేదన్నట్లుగా ఉందని అన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధి కోసం పత్రాలకే పరిమితమైనారని, ప్రతిపక్ష నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని, 10 ఏండ్లు ఎందుకు అభివృద్ధి చేయలేదని ఇప్పుడు చేస్తున్న అభివృద్ధిని ఎందుకు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. సీఎం ఒక్కొక్కటి పనులు చేసుకుంటూ వస్తున్నారన్నారు. ఆదాయం గల రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి ఇచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కి దక్కుతుందని అన్నారు. వాసాలమర్రి గ్రామంలో అందరికీ ఇండ్లు, డ్రైనేజీ, సిసి రోడ్లు అసంపూర్తిగా నిలిచిపోయిన పాఠశాల కు నిధులను మంజూరు చేసి అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రతిపక్ష నాయకులు తప్పులు తెలుసుకొని మా ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇచ్చి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని నేడు వస్తున్న మంత్రికి అధిక సంఖ్యలో గ్రామస్తులు స్వాగతం పలకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, ఆర్డీఓ కృష్ణారెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా నాయకులు ఎలగల రాజయ్య, భాస్కర్ నాయక్, దేవరుప్పల ఐలయ్య, రాజారాం నాయక్, పనిగట్ల సుదర్శన్ ,డొంకని వెంకటేష్, రామగోని వెంకటేష్ గౌడ్, పల్లపు రమేష్ ,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తా..

■ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, కాప్రా :**

మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని నరసింహనగర్ కాలనీలలో బుధవారం 7.50 లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ.. డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని అలాగే డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే, డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏఈ వేణుగోపాల్, కాలనీ ప్రెసిడెంట్ అరుణ్, రంగు ప్రసాద్, భానురి రాకేష్, విక్రమ్, వేణు గౌడ్, రామానుజం, మనీష్, శ్యామ్, ఐలవేని రాజు, వాసుచారి, నరసింహ గౌడ్, సాయి గౌడ్, సతీష్, వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, నవీన్ రెడ్డి, కాలనీ నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సురేష్ సేవలు మరువలేనివి

■ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ కి దివంగత జర్నలిస్ట్ మాదిరాజు సురేష్ సేవలు మరువలేనివి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ డివిజన్ పరిధిలోని KKR Garden లో ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్టు కీర్తిశేషులు మాదిరాజు సురేష్ కుమార్ సంస్మరణ సభలో ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివ రెడ్డి, BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు, జర్నలిస్ట్ సోదరులు, సురేష్ కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.



RTO కార్యాలయం ఉప్పల్ లో స్కూల్ వ్యాన్, ఆటో డ్రైవర్ వాళ్ళని ఫైన్ లా పేరుతో చలాన్ వేయడంతో స్థానిక డ్రైవర్ వాళ్ళు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో తెలుపగా ఎమ్మెల్యే RTO కార్యాలయం వద్దకు వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని వారిని ఇబ్బందులకు గురిచేయవద్దు అని తెలుపక సానుకూలంగా స్పందించిన RTO తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారు. స్కూల్ డ్రైవర్స్ కి అన్ని విధాలా అండగా ఉంటాను అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు కార్యకర్తలు డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

**జయభేరి, ఉప్పల్**

## కమిటీ హాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్



**జయభేరి, హయత్ నగర్ :**

హయత్ నగర్ డివిజన్లోని శ్రీనివాస కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీ వాసులందరూ వివిధ ప్రాంతాలకు చెందిన వారైనా ఒక చోట స్థిరపడి కలిసికట్టుగా ఉంటూ కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవడం అభినందించవలసిన విషయమని, అదేవిధంగా కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ స్థల దాతలు పిషాటి శ్రీకాంత్ రెడ్డిని, అలగరస్వామి రాజేంద్రన్ ని, నిర్మాణ దాతలైన కుంచారం బాల్ రెడ్డి, కుమారులు వెంకట్ రెడ్డి, జైపాల్ రెడ్డి వారు ప్రత్యేకంగా అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షులు మాణిక్ రెడ్డి, జైపాల్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు క్రిష్ణ, ధర్మ రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీలో లోక్ భవన్ నందు జాతీయ ఎస్టి కమిషన్ నెంబర్ కు ఫిర్యాదు

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండలో శ్రీ చైతన్య స్కూల్‌కు అక్రమంగా అనుమతిని మంజూరు చేసినందుకు నల్లగొండ జిల్లా విద్యా శాఖ ఉన్నతాధికారులు (ఎంఈఓ, డీఈఓ, ఆర్జేడీ)పై తీవ్ర ఆరోపణలు వ్యక్తమయ్యాయి. విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు & గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేతవత్ బాబురాం సమాచారం మేరకు - 2025 జూన్ 11న ఉదయం ఆయన ఈ స్కూల్ నిబంధనల ఉల్లంఘన, అసురక్షిత స్థానం గురించి అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేసినప్పటికీ అదే సాయంత్రం స్కూల్‌కు అనుమతి ఇచ్చారు. తీవ్ర ఉల్లంఘనలు స్కూల్ premises నుండి 100 మీటర్ల దూరంలో మద్యం దుకాణం, ఫంక్షన్ హాల్ ఉండటం - ఇది విద్యార్థుల భద్రతా నిబంధనలకు వ్యతిరేకం. స్కూల్ ప్రధాన రహదారి పైనే ఉండడం వలన ట్రాఫిక్ ప్రమాదాలకు విద్యార్థులు గురయ్యే ప్రమాదం. ఎటువంటి సైట్ ఇన్‌స్పెక్షన్ లేకుండా అనుమతి మంజూరు ఫిర్యాదును పూర్తిగా విస్మరించడం. దేవరకొండ ఎస్టీ రిజర్వ్డ్ నియోజకవర్గం అయినప్పటికీ ఈ విధంగా గిరిజన విద్యార్థుల హక్కులు నిర్లక్ష్యం చేయడం తీవ్ర అన్యాయం అని బాబురాం అన్నారు.

డిమాండ్లు: MEO, DEO, RJD తక్షణ సస్పెన్షన్. SC/ST (POA) చట్టం కింద క్రిమినల్ చర్యలు. స్కూల్ అనుమతి రద్దు. గిరిజన విద్యార్థులకు భద్రత కలిగిన ప్రభుత్వ పాఠశాలలో తరలింపు. గిరిజన కుటుంబాలకు నష్ట పరిహారం. ఈ విషయమై జాతీయ ఎస్టీ కమిషన్ (NCST) కు అధికారిక ఫిర్యాదు సమర్పించగా, కమిషన్ సభ్యులు సానుకూలంగా స్పందించారు. ఈ విషయంపై ఖచ్చితంగా దర్యాప్తు జరిపి చట్టపరమైన చర్యలు తప్పకుండా తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## తొలకరికంటే ముందే రైతు భరోసా




**జయభేరి, మేడ్చల్-మల్కాజ్గిరి :**

తొలకరి కంటె తొందరగా రైతు భరోసాతో రైతుల ఖాతాల్లోకి నిధులు అందించి రైతుల ముఖాల్లో సంతోషాన్ని చూస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అన్నారు. బుధవారం రైతు భరోసా పథకం ద్వారా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో 4291 మంది రైతుల ఖాతాల్లో 2.57 కోట్లు జమ అయిన సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రైతుల ముఖాల్లో సంతోషం కోసం రాష్ట్ర ప్రభుత్వం యాసంగి సీజన్ కంటె ముందుగానే రైతుల ఖాతల్లో నిధులు జమ చేయడం రైతుల మంచి భవిష్యత్తుకు మచ్చు తునక అన్నారు. విడతల వారిగా రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు పడతాయని, వ్యవసాయానికి పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వము రైతు భరోసా నిధులు అందించడం పై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శివగంగా కాలనీలో సి.సి రోడ్డు పనులును ప్రారంభించిన కార్పొరేటర్

**జయభేరి, హయత్ నగర్ :**



మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని శివగంగా కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులుతో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి సుమారు రూ.24.00 లక్షల వ్యయంతో కూడిన నూతన సి.సి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హయత్ నగర్లోని శివారు ప్రాంతాలైన నా డివిజన్లో ప్రతి కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా C.C రోడ్డులు, భూగర్భ డ్రైనేజీ లైన్లు, కనీస మౌలిక సదుపాయాలను కల్పించడంలో ప్రతినిత్యం జిహెచ్ఎంసి అధికారులతో కొట్లాడి మరి నిధులు మంజూరు చేయించుకుంటూ దినదిన అభివృద్ధి చెందుతున్న కాలనీలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడమే నా వంతు బాధ్యతగా ప్రజల ఆశీర్వాదంతో ముందుకు కొనసాగుతున్న అని అన్నారు. కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులలో కాలనీవాసులు భాగ్యస్వాములై భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా రోడ్డును చేపట్టాలన్నారు. సీ.సీ రోడ్డు పనులను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలని సూచించి. సరైన నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డును నిర్మించాలని గుత్తేందారులుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, సభ్యులు తొంట బాబు, సతీష్ రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్ చారి, రాజేశ్వరి, రవీందర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్, చంద్రా రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలో యదేచ్ఛగా పుస్తకాల వ్యాపారం

■ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో విద్యాధికారికి వినతి పత్రం అందజేత

**జయభేరి, షాద్ నగర్, జూన్ 18 :**




షాద్ నగర్ లో ఇష్టాను రాజ్యాంగ వ్యవహరిస్తున్న పాఠశాలపై విద్య అధికారికి వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు. ఒక పేరుతో పాఠశాల పర్మిషన్ తీసుకొని ఇంకో పేరుతో పాఠశాలలు నడుపుతున్న మానేజ్మెంట్ .వెంటనే విద్యాధికారి దీనిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యాధికారిని కోరారు. చేశారు. ఎస్ఎఫ్ ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలు, మంచి మౌలిక వసతులు, నాణ్యమైన విద్యను అందిస్తామని చెప్పుకుంటాయి. కానీ, ఈ సౌకర్యాల పేరుతో వసూలు చేసే అధిక ఫీజులు తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నాయి. ఫీజులలో ట్యూషన్ ఫీజు మాత్రమే కాకుండా, ప్రవేశ రుసుము, రవాణా రుసుము, కార్యకలాప రుసుము,నోట్ బుక్స్, యూనిఫామ్‌లు, పుస్తకాల కోసం అదనపు ఖర్చులు కూడా ఉంటాయి. ఈ ఖర్చులు మధ్యతరగతి తక్కువ ఆదాయ కుటుంబాలకు భరించలేని స్థాయిలో ఉంటాయి.నోట్ బుక్స్ ఖర్చు ఒక ఆందోళన ప్రైవేట్ స్కూల్స్ తరచూ విద్యార్థులకు నోట్ బుక్స్, పుస్తకాలు, ఇతర అవసరమైన సామగ్రిని తమ స్కూల్ నుండి మాత్రమే కొనుగోలు చేయమని బలవంతం చేస్తాయి. ఈ నోట్ బుక్స్ ధరలు సాధారణ మార్కెట్ ధరల కంటే చాలా ఎక్కువగా ఉంటాయి. ఉదాహరణకు, ఒక స్కూల్ అందించే నోట్ బుక్ ఇందులో స్కూల్ లోగో లేదా బ్రాండ్ పేరు ఉంటుందని చెప్పి, అధిక ధరను సమర్థించుకుంటాయి. ఈ విధానం తల్లిదండ్రులకు అనవసర ఖర్చును తప్పనిసరి చేస్తుంది. షాద్ నగర్ లో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు వారికీ ఎలా నచ్చితే ఆలా ఫీజులు వసూలు చేస్తూ పాఠ్యపుస్తకాలు మా దగ్గరే కొనాలి అని విద్యార్థుల తల్లిదండ్రులకు ఇబ్బంది కలుగజేస్తున్నారు. ఒక పేరుతో పర్మిషన్ తీసుకొని ఇంకో పేరు పెట్టి విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు కాబట్టి ఎంఈఓ ఈ విషయాలపై వెంటనే స్పందించాలి లేకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి శివశంకర్, వినయ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో ప్రజలను పట్టించుకునే నాథుడే లేడు

**జయభేరి, దేవరకొండ :**

అమలు గాని హామీలు ఇచ్చి ఆశ చూపి చివరాఖరకు చేతులెత్తేసి ప్రజాపాలనలో ప్రజలను పట్టించుకునే నాధుడే లేకుండా పోయిండు అని దేవరకొండ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు షేక్ ఇస్మాయిల్ విమర్శించారు. ప్రభుత్వ పథకాలు అగమ్య గోచరంగా మారాయన్నారు. ఒకవైపు ఇందిరమ్మ ఇళ్ళు రైతుబంధు ఆశ చూపి రాబోయే స్థానిక ఎన్నికల్లో ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తుందని మరొక వైపు కెసిఆర్ హయాంలో గ్రామ పంచాయతీలకు అందించిన ట్రాక్టర్లకు డీజిల్ పోయాలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం దివాలా తీసిందన్నారు.

పేరు గొప్ప ఊరు దిబ్బలా కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తంగా తయారయిందని, పాఠశాలలు ప్రారంభమైన సమీక్షలు లేవని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు డైవర్షన్ రాజకీయాలు చేస్తూ కెసిఆర్ ని కేటీఆర్ ను హరీష్ రావు అరెస్టుల మీద ఉన్న శ్రద్ధ పాలన మీద లేదని రాబోయే స్థానిక ఎన్నికల్లో తెలంగాణ రైతులు మహిళలు వృద్ధులు యువత కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం నేర్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.



# బస్సు పాస్ పెంపు పేద విద్యార్థులను విద్యకు దూరం చేయడమే

- బస్సు పాస్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి
- ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పవన్ చౌహాన్
- జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో షాద్నగర్ నియోజకవర్గ బస్ డిపో అసిస్టెంట్ మేనేజర్ కి వినతి పత్రం అందజేత




✍ జయభేరి, షాద్ నగర్, జూన్ 18 :

రాష్ట్రంలో ఆర్టీసీ సంస్థ విద్యార్థుల బస్ పాస్ చార్జీల పై 20 శాతం పెంపు వలన పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుందని వెంటనే పెంచిన చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పవన్ చవాన్, సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ ప్రభుత్వంని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా జిల్లా అధ్యక్షులు పవన్ చౌహాన్, ఆకాష్ నాయక్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు చదువు నిమిత్తం ఆర్టీసీ బస్సుల ద్వారా పట్టణాలకు వెళ్లి చదువుని కొనసాగిస్తున్న పరిస్థితి ఉందని, ఇప్పటికే పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకోడానికి సౌకర్యాలు లేకపోయినా ప్రభుత్వ కళాశాలలు చదువుతూ తమ చదువును కొనసాగిస్తున్నటువంటి తరుణంలో రాష్ట్రవ్యాప్తంగా బస్ చార్జీలు పెంపుతో పేద విద్యార్థుల పై మరింత భారం పడుతుందన్నారు. పేద విద్యార్థులను విద్యకు దూరం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల బస్ పాస్ చార్జీలు 20 శాతానికి పైగా పెంచుతున్నామని ఆర్టీసీ సంస్థ ప్రకటించినదని విద్యార్థులు బస్సు పాస్ ధర 20% పెంపును అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ వ్యతిరేకిస్తుందన్నారు. ప్రస్తుతం పెరిగిన ఖర్చులు కారణంగా విద్యార్థులు బస్సు పాసు ధరలు పెంచినట్లు అధికారులు వెల్లడించడం తగదన్నారు. పెంచిన ధరలతో రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్నప్పటికీ,బస్ పాస్ ధరలు పెంచడం ఎంతవరకు సబబు అని అన్నారు. విద్యార్థుల పెంచిన బస్సు పాస్ ధరలను తగ్గించి విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య రంగారెడ్డి జిల్లా జిల్లా సమితి డిమాండ్ చేస్తున్నామన్నారు. బస్ పాస్ పెంపుతో విద్యార్థులు తల్లిదండ్రులకు ఆర్థికంగా భారం కానున్నదని రాష్ట్రవ్యాప్తంగా సుమారుగా 11 లక్షల వరకు బస్సు పాసులు ఉన్నాయని విద్యార్థుల పైన అధిక భారం మోపకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని విద్యార్థుల పెంచిన బస్ పాసులు ధరలు తగ్గించాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ నాయకులు ఆకాష్, రాహుల్, శ్రీను, తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ కళ్లెం



✍ జయభేరి, హయత్ నగర్ :

హయత్ నగర్ డివిజన్ లోని RTC మజ్దూర్ కాలనీలో దాదాపు 96.5లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భూగర్భ డ్రైనేజ్, మంచి నీటి పైప్ లైన్,రెండు విడతలుగా నిర్మించిన నూతన సీసీ రోడ్లను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. హయత్ నగర్ డివిజన్లోని ప్రతి కాలనీ అభివృద్ధి చేయడం తన ఒక్క బాధ్యత అని గడిచిన నాలుగున్నర సంవత్సరాలుగా ఎన్నడూ లేని విధంగా హయత్ నగర్ డివిజన్ అభివృద్ధి చేయడం జరిగిందని, మౌలిక వస్తువులకు ప్రాధాన్యత ఇస్తూ దాదాపు డివిజన్లోని అన్ని కాలనీలో భూగర్భ డ్రైనేజ్, మంచి నీటి పైప్ లైన్, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, రానున్న రోజుల్లో కూడా హయత్ నగర్ డివిజన్ ప్రజల ఆశీస్సులతో హయత్ నగర్ డివిజన్ మరింత అభివృద్ధి చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సూర్య నాయక్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు నరసింహ చారి, శ్రీమన్నారాయణ, లక్ష్మణ్ కుమార్, నరేందర్, చంద్రశేఖర్ రెడ్డి, రుద్ర రమేష్, సాయినాథ్ జి, రాముడు, భాస్కర్, రాజా, బీజేపీ నాయకులు పారంద మహేష్, అమల్, శంకర్ నాయక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మండలంలో ఎంపీ ఈటల పర్యటన



✍ జయభేరి, మేడ్చల్ :

గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం ఎల్లంపేట్ పురపాలికలో ఆయన పర్యటించారు. సైదోనిగడ్డ తండా, శ్రీరంగవరం గ్రామాల్లో పర్యటించి మొక్కలు నాటారు. అనంతరం గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలను పరిశీలించి చిన్నారులతో ముచ్చటించారు. 44వ జాతీయరహదారి రేకులబావి కూడలి నుంచి సైదో నిగడ్డ తండా వరకు రహదారిపై వీధి దీపాల ఏర్పాటు, మురుగు పంటపొలాల్లో కలుస్తుందని గ్రామస్థులు ఎంపీ దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, భాజపా ఎల్లంపేట్, మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, శైలజ, నందారెడ్డి, నాయకులు దొడ్ల మల్లికార్జున్, అమరం మోహన్ రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ



✍ జయభేరి, మేడ్చల్ :

అనారోగ్యంతో ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం బాసటగా నిలుస్తుందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీకి చెందిన బండారి నరేష్ ముదిరాజ్ కు సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా మంజూరైన రూ.30 వేల చెక్కును మాజీ కౌన్సిలర్ బీజేపీ నాయకుడు దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎంపీ ఈటల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిదిలోని సుకృతి డిలైట్ వెల్ఫర్ అసోసియేషన్ తమకు రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించాలని కోరుతూ ఎంపీ ఈటల రాజేందర్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సుకృతి డిలైట్ వెల్ఫర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, సభ్యులు శంకర్ బసవ, సందీప్ కుమార్ రెడ్డి, రవిశంకర్, పవన్ కుమార్ గౌడ్, వేణుగోపాల్ రావు, రమణ, బల్కుమ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలు సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలి





✍ జయభేరి, తుర్కపల్లి, జూన్ 18 :

మాదిగలు సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 శాతం రిజర్వేషన్లు ఉపయోగించుకొని విద్య ,ఉద్యోగ రంగాల్లో మాదిగలు రాణించాలని అన్నారు. జూలై 7న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాల్లో సభలు పెట్టి అన్ని కులాల వారికి కృతజ్ఞతలు తెలుపుతూ సత్కారం చేస్తామని అన్నారు. జులై 7న అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ జెండాలను ఆవిష్కరణ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్ర స్వామి, జాతీయ నాయకులు మంద శంకర్, పల్లెపాటి చంద్రహాస్, బూడిద జానీ, జేరిపోతుల కరుణాకర్, గడ్డమీది యాదగిరి ,కోట ఉప్పలయ్య, సోన్నాయిల రఘు, కోట స్వామి దాస్, కోట జగదీష్, కొమ్ము ఎల్లేష్, ఎర్రోళ్ల సుదర్శన్ ,జంగస్వామి, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు నిజమైన నిరుపేదలకు కేటాయించాలి

- పంజాల అశోక్ గౌడ్ బిజెపి మండల అధ్యక్షులు గజ్వేల్

✍ జయభేరి, గజ్వేల్, జూన్ 18 :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం ఇందిరమ్మ ఇళ్లు నిజమైన నిరుపేదలకు కేటాయించాలి అని గజ్వేల్ ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ అనిత మేడం గారికి వినతి పత్రం అందజెయడం జరిగింది అని కేంద్ర ప్రభుత్వం అవాస్ యోజన క్రింద నిరుపేదలకు ఇళ్లు నిర్మించాలి అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కు 32,426 వేల కోట్ల రూపాయలు చెల్లిస్తే ఇక్కడ మాత్రం నిరుపేదలకు కెటయించకుండా కేవలం అధికార పార్టీ కార్యకర్తలకు ఇవ్వడం కాంగ్రెస్ నాయకులు చెప్పిన పేర్లు మాత్రం మే లీస్ట్ అవుట్ చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నమని నిజమైన నిరుపేదలను గుర్తించి వారికి మాత్రమే కెటయించాలని లేని భారతీయ జనతా పార్టీ అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు మణే శేఖర్,మండల సీనియర్ నాయకులు వాంజరి రాజు,మండల ప్రధానకార్యదర్శి లు ఇప్ప స్వామి,బారు అరవింద్,మండల ఉపాధ్యక్షులు భీనమైన ప్రభాకర్,శివమల్లు శ్రీకాంత్ గౌడ్,శాతం స్వామి, కార్యదర్శి కూర స్వామి,మండల లీగల్ సెల్ కన్వీనర్ కర్నాల శ్రీనివాస్,యువ నాయకులు అనిల్, మండల నాయకులు గణేష్, నర్సింలు, మదుసుధన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నదే ప్రజా ప్రభుత్వం ఉద్దేశ్యం

- తెలంగాణ రాష్ట ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది
- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

✍ జయభేరి, కొండమల్లేపల్లి :



కొండమల్లేపల్లి మండలం కొలముంతల్ పహాడ్ రైతు వేదిక సమీపంలో నూతనంగా నిర్మించిన కేజీబీవి పాఠశాల భవనాన్ని ప్రారంభించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలకు వెలుగులు ప్రసాదించే విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి పేద, మధ్యతరగతి విద్యార్థులకు గుణాత్మకమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి దే అని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల హయాంలో నిర్మించిన కస్తూర్బాగాంధీ పాఠశాలలో సరైన వసతుల్లేక విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు అని అన్నారు.

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కోట్లాది రూపాయలను ఖర్చు చేసి అన్ని హంగులతో నూతన భవనాలను నిర్మిస్తున్నారు అని పేర్కొన్నారు. గురుకుల హాస్టల్ విద్యార్థుల ఆలనా పాలన చూస్తున్న ప్రజా ప్రభుత్వం 40% డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ ఛార్జీలు పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వం. విద్యార్థులకు పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందించడంపై హర్షం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు. గురుకుల హాస్టల్ విద్యార్థులకు అభయ హస్తంగా మారిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే దృఢసంకల్పంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, PACS చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్,మాజీ వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు,మాజీ జడ్పీటీసీ సలహాదారుడు యుగంధర్ రెడ్డి,DE శైలజ,MEO నాగేశ్వర్ నాయక్, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి,AE లస్కర్, ప్రిన్సిపాల్ సరళ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,ఆయా మండలాల వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, NSUI నాయకులు విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అజీజ్ కు మిత్ర బృందం సన్మానం

✍ జయభేరి, దేవరకొండ :



ఆల్ ఇండియా బైక్ రైడ్ దేవరకొండ నుండి ఏప్రిల్ 18 వ తేదీ ఆల్ ఇండియా బైక్ యాత్రకు శ్రీకారం చుట్టి ఏపీ, ఒడిశా, కలకత్తా, ఢిల్లీ, పంజాబ్, హిమాచల ప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక ఇతర రాష్ట్రాలు తిరుగుతూ ప్రయాణం కొనసాగిస్తూ తిరిగి దేవరకొండకు చేరుకున్నారు 27.000 కిలోమీటర్లు విజయవంతం పూర్తి చేసుకొని తన స్వగృమైన దేవరకొండ పట్టడానికి విచ్చేసినటువంటి మిత్రుడైన అజీజ్ కు సంతోషిమాత కాలనీ లో BRS దేవరకొండ పట్టణ యూత్ అధ్యక్షుడు పొట్ట మధు ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానం చేసి చేసినారు ఇలాంటి విజయాలు ఎన్నో సాధించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆంజనేయులు, పొట్ట నాగరాజు, పొట్ట బిక్షపతి, నాగేల్ల సంతోష్ కుమార్, అంకురి సంతోష్, జిల్లా వెంకటేష్, కంచర్ల శివ, పొట్ట రాకేష్, పొట్ట వినయ్, గుర్రం శంకర్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి ఆకస్మిక సందర్శన

✍ జయభేరి, దేవరకొండ :

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు దేవరకొండ యందు నల్గొండ జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. సందర్భంగా పాఠశాలలో పలు సూచనలు సంతృప్తి చెందడం జరిగిం. నూతనంగా అడ్మిషన్ అయిన విద్యార్థులకు స్కూలు యూనిఫామ్, పాఠ్య పుస్తకాలను అందించడం జరిగినది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, బక్కయ్య, శ్రీపతి రావు, కొర్ర లోక్య నాయక్, అబిద్అలి, పండరినాథ్, వినయ్ కుమార్ గణేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు డాక్యుమెంటరీ ఫిల్మ్ పోస్టర్ ఆవిష్కరణ



✍ జయభేరి, దేవరకొండ :

తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో దేవరకొండ లైఫ్ ఇన్ ఏ సెంచరీ AI డాక్యుమెంటరీ ఫిల్మ్ దేవరకొండ 100 సంవత్సరాల ఫోటోలను ఉపయోగించి AI సాంకేతికతతో యూనుస్ ఫర్హాన్ దర్శకత్వంలో రూపొందించబడిన మొట్ట మొదటి తెలుగు డాక్యుమెంటరీ ఫిల్మ్ పోస్టర్ ను స్థానిక మునిసిపల్ కార్యాలయం నందు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మునిసిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, సీ. అసిస్టెంట్ రాకేష్, వార్డు ఆఫీసర్స్, యం. డి. సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## చార్టెడ్ అకౌంటెంట్ ఆత్మహత్య

✍ జయభేరి, గచ్చిబౌలి :

గచ్చిబౌలి పోలీసు స్టేషన్ లో రాజరాజేశ్వరి కాలనీ చార్టెడ్ అకౌంటెంట్ ఆత్మహత్య చేసుకున్నాడు. తలకు ప్లాస్టిక్ కవర్ చుట్టుకొని హీలియం గ్యాస్ పెట్టుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన అక్క ఇంటికి వెళ్తానని చెప్పి రాజరాజేశ్వరి కాలనీ కు చార్టెడ్ అకౌంటెంట్ సురేష్ రెడ్డి వచ్చాడు.రెండు రోజుల కోసం ఓ సర్వీస్ అపార్ట్మెంట్ బుక్ చేసుకున్నాడు. మొదటి రోజు కాకుండా,మరుసటి రోజు డైరీ లో సూసైడ్ నోట్ రాసుకున్న సురేష్ రెడ్డి.. తనతో పాటు తెచ్చుకున్న హీలియం సిలిండర్ తో సూసైడ్ చేసుకున్నాడు. ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సూసైడ్ నోట్ లభ్యం అయింది.




✍ జయభేరి, హైదరాబాద్ జూన్ 18

ఈ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో చంద్రబాబు ప్రపోజ్ చేసిన అతిపెద్ద ప్రాజెక్టు బనకచర్ల. గోదావరి నీటిని సీమకు తరలించే ఈ ప్రాజెక్టుపై ఏపీ చాలా శ్రద్ధ పెడుతోంది. ఇప్పటికే దాని కోసం కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఫండింగ్ ఎలా రాబట్టాలో కూడా రూట్ మ్యాప్ సిద్ధం చేసింది. ఓ వైపు ఏపీ ఈ ప్రాజెక్టుపై చకాచకా పనులు చేస్తుంటే.. ఇంకోవైపు తెలంగాణ కూడా చాలా వేగంగా మూవ్ అవుతోంది. ప్రాజెక్టుపై అభ్యంతరాలున్నాయని ఇప్పటి వరకూ చెబుతూ వస్తున్న తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో అడుగు ముందుకేసి అఖిలపక్షాన్ని ఆహ్వానించారు. బనకచర్ల ప్రాజెక్టుపై చర్చకు ఆహ్వానిస్తూ అన్ని పార్టీల లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖలు పంపారు. బనకచర్ల ప్రతిపాదనకు తమ ప్రభుత్వం అభ్యంతరం చెబుతోందని.. ఈ విషయాన్ని ఇప్పటికే కేంద్రానికి పలు సార్లు చెప్పామని ఉత్తమ్ తన లేఖలో పేర్కొన్నారు. " ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి బంకచర్ల ప్రాజెక్టును నిర్మించాలని ప్రతిపాదించింది, ఈ ప్రతిపాదనలను భారత ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వ శాఖలు ఆర్థిక మంత్రిత్వ శాఖకు సమర్పించింది. ప్రాథమిక అధ్యయనంలో, ఈ ప్రాజెక్ట్ 1980 నాటి గోదావరి జల వివాద ట్రిబ్యునల్ అవార్డు, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014ను ఉల్లంఘించినట్లు కనిపిస్తోంది. ఈ ప్రాజెక్ట్ తెలంగాణ నీటి హక్కుకు భంగం కలిగిస్తుంద"ని లేఖలో పేర్కొన్నారు.గోదావరి బంకచర్ల లింక్ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వ అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ... జనవరి 22, 2025న కేంద్ర ఆర్థిక , జలశక్తి మంత్రులకు తాను లేఖ రాశానని ఉత్తమ్ కుమార్ రెడ్డి తాను ఎంపీలకు పంపించిన లేఖలో వివరించారు. గోదావరిబంకచర్ల అనుసంధాన పథకం DPR కేంద్రానికి అందలేదని, అయితే దానిని "ప్రస్తుత మార్గదర్శకాలు, ప్రస్తుత ట్రిబ్యునల్ అవార్డులు/అంతర్ రాష్ట్ర ఒప్పందాలు, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం APRA, 2014 కింద వివిధ నిబంధనల ప్రకారం" పరిశీలిస్తుందని హామీ ఇస్తూ, కేంద్ర జలశక్తి మంత్రి CR పాటిల్ తనకు 2025 మే 28న సమాధానం ఇచ్చారని చెప్పారు."నేను, సీఎం రేవంత్ రెడ్డి జూన్ 3న కేంద్రమంత్రి C R పాటిల్‌ను నేరుగా కలిసినప్పుడు కూడా ఈ విషయాన్ని ప్రస్తావించాం. ముఖ్యమంత్రి కేంద్రం మంత్రికి పంపిన లేఖలో ఈ అంశం కూడా ప్రధానంగా" ఉందని చెబుతూ.. ఉత్తమ్ కుమార్ రెడ్డి సీఎం రాసిన లేఖను ఎంపీలకు పంపారు. అలాగే జూన్ 13న మరో లేఖ రాసినట్లుగా కూడా చెప్పారు. "ప్రస్తుతం జల్ శక్తి మంత్రిత్వ శాఖ CWC సమీక్షలో ఉన్న గోదావరిబంకచర్ల పథకం యొక్క ప్రీఫీజిబిలిటీ నివేదికను తిరస్కరించాలని నేను అభ్యర్థించాను." అని ఉత్తమ్ ప్రస్తావించారు. బుధవారం సాయంత్రం ఉత్తమ్ కుమార్ రెడ్డి కార్యాలయంలో జరిగే ఎంపీల సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షత వహించారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం సభ్యులందరికీ ఆహ్వానం పంపారు. ఏపీ ప్రతిపాదించిన ప్రాజెక్టుపై తాము ఇప్పటికే అభ్యంతరాలను తెలిపామని... దీనిని ఎలా ముందుకు తీసుకెళ్లాలన్న దానిపైనే జరిగే సమావేశంలో చర్చిద్దాం అని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రతిపాదించారు.బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణలో అన్ని రాజకీయ పక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. దీనిపై అఖిల పక్ష సమావేశం పెట్టమని హరీష్‌రావ్ ఎప్పటి నుంచో అడుగుతున్నారు. అయితే ప్రభుత్వం దీనిపై అఖిలపక్ష సమావేశం పెట్టకుండా... అన్ని పార్టీల ఎంపీల సమావేశం ఏర్పాటు చేసింది. బీఆర్ఎస్‌కు లోక్‌సభ ఎంపీలు లేరు కానీ ఆ పార్టీ రాజ్యసభ ఎంపీలకు ఆహ్వానం అందింది. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో అన్ని పార్టీల ఎంపీలకు ఆంధ్ర చేపట్టిన ఈ ప్రాజెక్టుకు అభ్యంతరం చెప్పాలన్నదే వ్యూహంగా కనిపిస్తోంది. పార్లమెంట్ వేదికగా తెలంగాణ వాయిస్ వినిపించాలన్నది ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.పోలవరం బనకచర్ల ప్రాజెక్టుల వల్ల ఎగువ రాష్ట్రాలకులాంటి నష్టం లేదని... సముద్రంలోకి వృథాగా వెళుతున్న 3000 TMC ల నీటిని వాడుకోవడానికే ఈ ప్రాజెక్టులు చేపట్టామని ఆంధ్రప్రదేశ్ చెబుతోంది. "పోలవరం వద్ద లభ్యమయ్యే గోదావరి వరద జలాలను మాత్రమే ఉపయోగించుకుంటాం వృథాగా సముద్రంలోకి పోయే నీటిని మాత్రమే బనకచర్లకు తరలిస్తాం ఎక్కడా నికర జలాలను వాడట్లేదని స్పష్టంగా చెబుతున్నాం" అని ఏపీ నీటిపారుదల మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. తెలంగాణమ చాలా ప్రాజెక్టులకు ఎలాంటి అనుమతులు లేకుండానే టెండర్లు పిలిచిన పరిస్థితిని తాము చూశామని కాళేశ్వరం, సీతారామసాగర్, పాలమూరురంగారెడ్డి, సమ్మక్క బ్యారేజీ వంటి ప్రాజెక్టులకు ఎలాంటి అనుమతి లేకుండానే మీరు పనులు చేపట్టలేదా? అని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్టు తమ ఎగువున కట్టినా తాము సహకరించామన్నారు. "తెలంగాణ ప్రాజెక్టులు ఆపాలన్న దురుద్దేశం మాకు ఎప్పుడూ లేదు తెలంగాణలో ఎన్నోప్రాజెక్టులకు సీఎం చంద్రబాబు సహకరించారు " అని రామానాయుడు చెప్పారు.



## డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు నకిలీ పట్టాలు

■ పోలీసుల అదుపులో నలుగురు

✍ జయభేరి, సికింద్రాబాద్:

గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపును కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం పక్కదారి పట్టించి నకిలీ పట్టాలు సృష్టించి అమ్మేందుకు ప్రయత్నించి అడ్డంగా బుక్కయ్యారు. రెండు పడక గదుల ఇల్లు ఇప్పిస్తామని సొంత బంధువులనే మోసం చేసిన ముఠాను ఉత్తర మండల టాస్క్ ఫోర్స్ బండ్లగూడ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు.నలుగురు వ్యక్తుల ముఠాను అరెస్టు చేసి వారి నుండి 5 లక్షల 50 వేల రూపాయల నగదు, నాలుగు సెల్ ఫోన్లు, 6 స్టాంపులు, 11 పట్టాలను స్వాధీనం చేసుకున్నట్లు ఉత్తర మండల టాస్క్ ఫోర్స్ డిసిపి సుధేంద్ర తెలిపారు.30 మందిని మోసగించి 42 లక్షల వరకు డబ్బులు వసూలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.
సొంత కుటుంబీకులు,బంధువులకు తక్కువ ధరకే రెండు పడక గదుల ఇళ్లను ఇప్పిస్తామని నమ్మించి నకిలీ పట్టాలను సృష్టించి మోసం చేశారు.పిక్ సార్ట్ యాప్ ద్వారా నకిలీ ఇళ్ల పట్టాలను తయారుచేసిన ముఠా సభ్యులు 11 మందికి పట్టాలను అందజేశారు. బండ్లగూడ ప్రాంతానికి చెందిన మహమ్మద్ అహ్మద్, అంజాద్, కౌసర్ అలీ, రాజశేఖర్ లు ఒక ముఠాగా ఏర్పడి రెండు పడక గదుల ఇల్లు ఇప్పిస్తామని బంధువులకు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. తక్కువ ధరకే రెండు పడక గదుల ఇల్లు వస్తున్నాయన్న ఆశతో వారి బంధువులతో పాటు మరి కొంతమంది బండ్లగూడలో ఉన్న రెండు పడక గదుల ఇళ్ల కోసం ఒక్కొక్కరి నుండి 1,50,000 రూపాయల నుండి 2 లక్షల వరకు వసూలు చేసినట్లు తెలిపారు. బండ్లగూడ లో ఉన్న రెండు పడక గదుల ఇళ్లను చూపించి ఇక్కడే నివాసం ఉండే విధంగా కేటాయింపులు జరిపి పట్టాలను అందజేస్తామని చెప్పి వారి నుండి డబ్బులు తీసుకుని నకిలీ పట్టాలను ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. రెవెన్యూ అధికారుల స్టాంపులు సంతకాలను సైతం ఫోర్జరీ చేసి పట్టాలను పిక్ సార్ట్ యాప్ ఉపయోగించి సృష్టించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. వారి బంధువులను నమ్మించే ప్రయత్నంలో భాగంగా బండ్లగూడలో నిర్మించిన ఇళ్లను కూడా వారికి చూపించినట్లు పోలీసులు పేర్కొన్నారు. రెండు పడక గదుల ఇల్లు వచ్చాయని నమ్మిన వాళ్లు అక్కడికి వెళ్లి ఆరా తీయగా నకిలీ పట్టాలని సృష్టించి మోసం చేసినట్లు బాధితులు గ్రహించి మంగళహాట్ బండ్లగూడ తదితర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఉత్తర మండల టాస్క్ ఫోర్స్ పోలీసుల సహకారంతో నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

## ఎన్ కౌంటర్ లో ముగ్గురు మావోయిస్టులు హతం

■ మృతుల్లో ఉదయ్, అరుణ

✍ జయభేరి, అల్లూరి :

రంపచోడవరం అడవుల్లో ఎన్కౌంటర్ చోటు చేసుకుంది. పోలీసులుమావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. కాల్పుల్లో మావోయిస్టు కీలక నేతలు ఉదయ్, అరుణ మృతి చెందినట్లు సమాచారం. మృతులు మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు ఉదయ్, మావోయిస్టు జోనల్ కమిటీ సభ్యురాలు అరుణ. కాల్పుల్లో మరో మావోయిస్టు మృతిచెందినట్టు సమాచారం. పోలీసులు మూడు ఏకే47 గన్లు స్వాధీనం చేసుకున్నారు.

## జగన్ పర్యటనలో అపశృతి

✍ జయభేరి, గుంటూరు:

గుంటూరు జిల్లా గుంటూరు లాల్ పురం హైవే పై రోడ్డు బుధవారం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా ఓ కార్యకర్త కు తీవ్ర గాయాలయ్యాయి. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రయాణిస్తున్న ర్యాలీ వాహనాలలో ఒక వాహనం ఢీకొట్టడంతో వ్యక్తి గాయపడ్డాడు. అతన్ని స్థానికులు పక్కకు తీసి ప్రథమ చికిత్స చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## నేనూ ట్యాపింగ్ బాధితురాలినే..

■ ఫోన్ ట్యాపింగ్ పై కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

✍ జయభేరి, అమరావతి:

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ పై ఎపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కీలక కామెంట్స్ చేశారు. తన ఫోన్ కూడా ట్యాపింగ్ జరిగిందని ఆమె చెప్పారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారి అయిన మాజీ ఎస్ఐబి చీఫ్ ప్రభాకర్ రావు.. సుప్రీం ఆదేశాల మేరకు భారత్ కు వచ్చి సిట్ విచారణకు హాజరయ్యారు. ఇప్పటివరకు ఆయనను మూడుసార్లు విచారించిన అధికారులు.. ఈ కేసులో దూకుడు పెంచారు. మరోసారి ఈ కేసులో నిందితులైన ప్రణీత్ రావు వంటి వారిని మళ్లీ విచారిస్తూ కీలక సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఈ క్రమంలో వైఎస్ షర్మిల ఫోన్ ట్యాపింగ్ పై స్పందించారు.బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ నిజమేనని చెప్పారు. "బైబిల్ మీద ప్రమాణం చేసి చెప్తున్నా... ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నది వాస్తవమే. నా ఫోన్, నా భర్త ఫోన్, నా దగ్గర వాళ్ల ఫోన్‌లు ట్యాప్ చేశారు. ఫోన్ ట్యాప్ జరిగినట్లు స్వయంగా వైవీ సుబ్బారెడ్డి నిర్ధారించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణకు ఎక్కడికి రమ్మని చెప్పినా వస్తా. ఫోన్ ట్యాపింగ్‌పై ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు విచారణ వేగవంతం చేయాలి. తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్, జగన్ సంబంధం ముందు.. రక్తసంబంధం కూడా చిన్నబోయింది" అని షర్మిల పేర్కొన్నారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న పోలీసులు

✍ జయభేరి, ఏలూరు:

బాల్య వివాహం జరుగుతుందన్న సమాచారాన్ని పోలీసు అత్యవసర నంబరు 112 ద్వారా అందుకున్న పోలీసులు ఆ బాల్య వివాహాన్ని అడ్డుకున్నారు. ఈ ఘటన ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోణంగి గ్రామంలో బుధవారం ఉదయం చోటు చేసుకుంది. పోణంగి గ్రామానికి చెందిన 20 ఏళ్ల యువకుడు అదే ప్రాంతానికి చెందిన 17 ఏళ్ల బాలిక కు ఇరువురి కుటుంబాల పెద్దలు లోహం జరిపేందుకు నిశ్చయించుకుని బుధవారం వివాహ ముహూర్తాన్ని ఖరారు చేశారు మొదటి అడుగుగా పెళ్లికి కూడా సిద్ధమయ్యారు ఇంకొద్ది సేపట్లో పెళ్లి సంతు ముగుస్తుంది అనగా స్థానికులు ఈ విషయాన్ని పోలీసు అత్యవసర నెంబర్ 112 ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. రూరల్ ఏఎస్సై స్వామి తన సిబ్బందితో ఘటన స్థలానికి వెళ్లి వివాహాన్ని నిరోధించారు అనంతరం ఇరు కుటుంబాల వారిని పోలీస్ స్టేషన్ కౌన్సిలింగ్ కోసం తరలించారు

## పాకిస్తాన్ కు మోడీ వార్నింగ్

✍ జయభేరి, న్యూఢిల్లీ, జూన్ 18



సభ్య దేశం కాకపోయినా భారత్‌కు ఈ ఏడాది జీ7 సమ్మిట్‌లో పాల్గొనే అవకాశం లభించడంతో ప్రధాని మోదీ కెనడాకు వెళ్లారు. అదే వేదికగా పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై ప్రధాని మోదీ ప్రస్తావించారు. ఉగ్రవాదంపై పాక్ తీరును ఎండగట్టారు. కెనడాలోని కనానిస్కిస్‌లో మంగళవారం జరిగిన G7 సమ్మిట్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొని ఉగ్రవాదంపై కలిసి పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. G7 సమ్మిట్ సందర్భంగా దక్షిణ కొరియా, మెక్సికో, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా అధినేతలను కలిశారు. తనకు అవకాశం ఇచ్చిన నేతలకు ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలిపారు.కెనడాలోని కనానాస్కిస్‌లో జరిగిన G7 ఔట్రీచ్ సెషన్‌లో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "ఏప్రిల్ 22న జమ్మూకాశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన జరిగిన ఉగ్రవాద దాడి కేవలం ఆ ప్రాంతం మీద దాడి మాత్రమే కాదు, ప్రతి భారతీయుడి గుర్తింపు, గౌరవంపై జరిగిన దాడి. ఇది మొత్తం మానవాళిపై జరిగిన ఉగ్రదాడి. ఉగ్రవాదం మానవాళికి శత్రువు, అది ప్రతి ఒక్కరికీ ముప్పులాంటిది. ఇది ప్రజాస్వామ్య విలువలను కాపాడుకునే అన్ని దేశాలకు వ్యతిరేకం. ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం, మన ఆలోచనలు, విధానాలు స్పష్టంగా ఉండాలి. ఏ దేశమైతే ఉగ్రవాదాన్ని సమర్థిస్తుందో అందుకు తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుంది." అన్నారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఒకవైపు అన్ని రకాల ఆంక్షలు విధించడానికి మేం సిద్ధంగా ఉన్నాము. మరోవైపు, ఉగ్రవాదాన్ని బహిరంగంగా సమర్థించే దేశాలకు రిటర్న్ గిఫ్ట్ లు సైతం లభిస్తున్నాయి. దురదృష్టవశాత్తు, గ్లోబల్ సౌత్ దేశాలు అనిశ్చితి, సంఘర్షణలతో ఎక్కువ ప్రభావితం అవుతున్నాయి. ఆహారం, ఇంధనం, ఎరువులు, ఆర్థిక సంబంధిత సంక్షోభాలతో వారు ప్రభావితం అవుతున్నారు. ఆ దేశాల్లో నెలకొన్న అనిశ్చితి, సమస్యలను ప్రపంచ వేదికపైకి తీసుకురావడాన్ని భారతదేశం తన బాధ్యతగా భావిస్తుందని'' పేర్కొన్నారు.ప్రధాని మోదీకి కనానిస్కిస్‌లో కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఘన స్వాగతం పలికారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ 'X'లో పోస్ట్ చేస్తూ, ''ప్రపంచ పురోగతి, సహకారం కోసం అడుగులు పడుతున్నాయి. కెనడా ప్రధాని మార్క్ జె. కార్నీ కెనడాలోని కనానిస్కిస్‌లో జరిగిన G7 సమ్మిట్ లో ప్రధాని నరేంద్ర మోదీకి స్వాగతం పలికారని'' అని రాసుకొచ్చారు.

**ట్రంప్ కు డైరక్ట్ కౌంటర్**

భారత్‌పాక్ మధ్య యుద్ధం ఆపింది నేనే అంటూ పదేపదే చెప్పుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కి మోదీకి గట్టి డోస్ ఇచ్చారు. "మీకు అంత సీన్ లేదు" అని అర్థం వచ్చేలా క్లాస్ తీసుకున్నంత పనిచేశారు. మీ జోక్యాన్ని ఎవ్వరూ అడగలేదంటూ ట్రంప్‌కి తేల్చిచెప్పారు ప్రధాని మోదీ. భారత్, పాక్ మధ్య ట్రంప్ మధ్యవర్తిత్వం ప్రకటనను ప్రధాని మోదీ ఖండించారు. జమ్ముకశ్మీర్‌పై భారత్‌పాక్ మధ్య ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని కూడా స్పష్టం చేశారు. ఇక ముందు కూడా ఒప్పుకునే ప్రసక్తే లేదని అన్నారు.ట్రంప్ విజ్ఞప్తి మేరకు 35 నిమిషాల పాటు మోదీ ఫోన్ కాల్ మాట్లాడారు. ఈ సందర్భంగా.. "కాల్పుల విరమణపై పాక్‌తో మేం నేరుగా చర్చించాం. పాక్ విన్నపం మేరకు కాల్పుల విరమణపై చర్చించాం. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతూనే ఉంది." ప్రధాని అన్నారు. వాస్తవానికి ఈ విషయాన్ని మోదీ నేరుగా ట్రంప్‌కే చెప్పాల్సి ఉంది. కానీ కెనడాలో ఇద్దరు నేతల సమావేశం జరగలేదు. కానీ ఇరాన్‌ఇజ్రాయెల్ ఉద్రిక్తతల నేపథ్యంలో ట్రంప్ హుటాహుటిన అమెరికాకు బయల్దేరారు. మోదీని కలుసుకోలేకపోయిన ట్రంప్, ఆయనతో ఫోన్‌లో మాట్లాడినట్లు భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి వివరించారు.కెనడాలో G7 సమ్మిట్ లో పాల్గొని ప్రధాని మోదీ క్రొయేషియా వెళ్లారు. దానికి ముందు తిరుగు ప్రయాణంలో అమెరికా వస్తారా అని ట్రంప్ ప్రధాని మోదీని అడిగారు. ప్రస్తుత షెడ్యూల్ కారణంగా అది కుదరదని మోదీ, ట్రంప్‌తో అన్నారు. అయితే త్వరలో సమావేశం కావాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఇరాన్‌ఇజ్రాయెల్ యుద్ధంపైనా కూడా చర్చించారు. రష్యాఉక్రెయిన్ నేరుగా మాట్లాడుకోవాలని మోదీ అభిప్రాయపడ్డారు.

## మద్యం మత్తులో స్నేహితురాలినే చంపేసింది

✍ జయభేరి, తిరుపతి, జూన్ 18



చిత్తూరులో ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో పోలీసులు రంగంలోకి దిగారు. చిత్తూరు రూరల్ చెర్లోపల్లిలో జరిగిన ఘటనపై పోలీసుల దర్యాప్తు ప్రారంభించారు. జూన్ 12వ తేదీన ఇంట్లో మంచంపై విగతజీవిగా పడి ఉన్న సరోజ అనే మహిళది సహజ మరణంగా భావించారు. జూన్ 13వ తేదీన అంత్యక్రియలు కూడా పూర్తి చేశారు. అయితే అసలు నిజం ఇప్పుడు బయట పడింది. దీంతో పోలీసులు కూపీలాగుతున్నారు. సరోజ కొడుకు కన్నన్ కు ఒక బాలుడు ఇచ్చిన సమాచారంతో పోలీసులకు ఫిర్యాదు అందింది. ఆరా తీస్తే, పక్కింటిలో ఉన్న స్నేహితురాలు నదియానే సరోజను హత్య చేసినట్లు నిర్ధారణ అయ్యింది. వివరాల్లోకి వెళితే సరోజనదియా ఇద్దరూ మంచి ఫ్రెండ్స్. ఇద్దరూ వియ్యంకురాళ్లు కావాలని అనుకున్నారు. ఇందులో భాగంగానే చిత్తూరు శివారు ప్రాంతం యాదవ కాలనీలో ఉన్న సరోజనదియాల కులాలు వేరైనా స్నేహంగానే చాలా కాలం మెలిగారు. సరోజకు ఇద్దరు కొడుకులు, కూతురు ఉండగా.. చిన్న కొడుకు కన్నన్‌కు నదియా కూతురుతో పెళ్లి చేయాలని భావించారు.జూన్ 12వ తేదీన నదియాసరోజలు ఇద్దరూ ఇంటి వద్దే మద్యం కూడా సేవించారు. మాటల్లో కూతురును సరోజ కొడుకుకు ఇచ్చి పెళ్లి చేయాలనుకున్న నదియా కూతురు పెళ్లి ప్రస్తావన సరోజతో తెచ్చింది. ఇక్కడే కులం అడ్డొచ్చింది. కులాలు వేరుకోవడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. స్నేహితులుగా ఉన్న వారి మధ్య ఒక్కసారి వచ్చిన కులం ప్రస్తావనే గొడవకు దారి తీసింది. మద్యం మత్తులో ఉన్న సరోజను ప్లాస్టిక్ కవర్ కప్పి దిండుతో ఊపిరి ఆడకుండా చేసిన నదియా.. హంతమార్చింది. స్నేహిరాలినే హంతకురాలిని చేసింది. ఒకరిని హత్య చేసే దాకా పరిస్థితిని తీసుకెళ్ళింది.అయితే సరోజ మంచంపై మృతి చెంది ఉండటంతో.. సహజ మరణంగా భావించిన కుటుంబ సభ్యులు జూన్ 13వ తేదీన అంత్యక్రియలు నిర్వహించారు. రెండు రోజుల క్రితం ఇంటి పక్కనే ఉన్న పిల్లోడు సరోజ మరణంపై నిప్పులాంటి నిజాన్ని బయట పెట్టాడు. సరోజ కొడుకు కన్నన్‌కు సరోజ మర్డర్‌లో నదియా పాత్రను బయటపెట్టాడు. సరోజకు ఫుల్ గా మద్యం తాగించి, మత్తులో ఉండగా ముఖానికి ప్లాస్టిక్ కవర్ కప్పి దిండుతో నొక్కి చంపిందని ఆ కుర్రాడు చెప్పాడు. దీంతో తల్లి సరోజది సహజ మరణం కాదని, హత్య చేసినట్లు భావించిన కొడుకు కన్నన్ చిత్తూరు తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు తిరుపతిలో నిందితురాలు నదియాను అదుపులోకి తీసుకన్నారు.తమదైన శైలిలో పోలీసులు విచారించడంతో అసలు విషయం బయటపడింది. సరోజ కొడుకుకు తన కూతుర్ని ఇచ్చి పెళ్లి చేయాలని నదియా ప్రపోజల్ పెట్టగా అప్పటికే మద్యం మత్తులో ఉన్న సరోజ, నదియా కులం ఏంటని నిలదీసింది. కులాన్ని దూషించిన సరోజపై నదియాకు కోపం కట్టలు తెంచుకుంది. మద్యం మత్తులో ఉన్న సరోజను నదియా హతమార్చింది. హత్య చేసినట్లు పోలీసుల ముందు వెల్లడించింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు సరోజ మర్డర్ ప్లాన్ ను క్లూస్ టీం రంగంలోకి దిగారు. సరోజను హత్య తీసి పాతిపెట్టిన ప్రాంతంలో శరీర భాగాలను సేకరించిన పోలీసులు పోస్టుమార్టం నిర్వహించారు. ఇప్పటికీ పోలీసుల అదుపులో ఉన్న నదియాను విచారిస్తున్న పోలీసులు కేసు మిస్టరీని ఛేదించే పనిలో ఉన్నారు.

## బ్రహ్మోస్ ఏరోస్‌ఊస్ ను విస్తరించండి

■ సీఎం రేవంత్ రెడ్డి



✍ జయభేరి, హైదరాబాద్:

బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను మరింతగా విస్తరించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆ సంస్థ ప్రతినిధులను కోరారు. డిఫెన్స్ కారిడార్ ఏర్పాటు చేసేందుకు హైదరాబాద్, బెంగళూరు అనుకూలమైన ప్రాంతంగా ముఖ్యమంత్రి వివరించారు. బ్రహ్మోస్ మిస్సైల్ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్ ఎండీ, సీఈఓ డాక్టర్ జైతీర్థ్ ఆర్. జోషి , బ్రహ్మోస్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సూరంపూడి సాంబశివ ప్రసాద్ , డీఆర్డీఎల్ జీఏ శ్రీనివాస మూర్తి గారితో పాటు పలువురు ముఖ్యమంత్రి ని కలిశారు. దేశంలో తెలంగాణ పెట్టుబడులకు అనుకూలమైన ప్రదేశమని ముఖ్యమంత్రి గారు ఆ ప్రతినిధి బృందానికి వివరిస్తూ, బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణ కోసం తెలంగాణ, హైదరాబాద్ను ఎంచుకోవాలని కోరారు. అందుకు ప్రభుత్వం వైపు నుంచి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తిపై బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రతినిధి బృందం సానుకూలంగా స్పందించింది.

## ఏపీపీఎస్సీ ఇంటర్వ్యూలు




✍ జయభేరి, విజయవాడ, జూన్ 18:

ఆంధ్రప్రదేశ్ గ్రూప్ 1 పోస్టులకు తుది గట్టానికి రంగం సిద్ధమైంది. ఇప్పటికే ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలు పూర్తికాగా.. తాజాగా ఇంటర్వ్యూ షెడ్యూల్‌ను ఏపీపీఎస్సీ విడుదల చేసింది. ఇటీవల విడుదలైన ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాల్లో 1:2 నిష్పత్తిలో ఇంటర్వ్యూకి అభ్యర్థులను ఎంపిక చేశారు. ఈ ప్రకారంగా మొత్తం 182 మంది ఇంటర్వ్యూకి అర్హత సాధించారు. వీరందరికీ జూన్ 23 నుంచి జులై 15వ తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. ఈ మేరకు సంబంధిత ఇంటర్వ్యూ తేదీలను కమిషన్ అధికారిక వెబ్‌సైట్లో పొందుపరిచింది.
ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలు జూన్ 10న విడుదలయ్యాయి. మే 3 నుంచి 9 వరకు నిర్వహించిన మెయిన్స్ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 4,497 మంది అభ్యర్థులు హాజరయ్యారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, అనంతపురం పట్టణాల్లోని మొత్తం 13 పరీక్ష కేంద్రాల్లో ఈ పరీక్షలు జరిగాయి. ఏపీపీఎస్సీ త్వరతగతిన మూల్యాంకనం పూర్తి చేసి పరీక్షలు పూర్తైన కేవలం నెల రోజుల్లోనే ఫలితాలు విడుదల చేసింది. ఇంటర్వ్యూలకు హాజరయ్యే రోజునే అభ్యర్థులకు ఏపీపీఎస్సీ కార్యాలయంలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కూడా నిర్వహిస్తారు. కాబట్టి అభ్యర్థులు ముందుగానే అవసరమైన అన్ని సర్టిఫికెట్లను సిద్ధం చేసుకోవల్సి ఉంటుంది. ఇక స్పోర్ట్స్ క్యాటగిరీలో ఎంపికైన 42 మంది అభ్యర్థులకు జూన్ 17న ఏపీపీఎస్సీ కార్యాలయంలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తి చేసినట్లు కమిషన్ కార్యదర్శి తెలిపారు. కాగా ఏపీపీఎస్సీ మొత్తం 81 గ్రూప్ 1 పోస్టుల భర్తీకి 2023 నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. తుది దశ అయిన ఇంటర్వ్యూ అనంతరం అభ్యర్థుల మార్కులతో కూడిన ఫైనల్ మెరిట్ లిస్ట్‌ను కమిషన్ విడుదల చేస్తుంది. అనంతరం ఎంపికైన వారందరికీ నియామక పత్రాలు అందజేయడం జరగుతుంది.



# 'హరిహర వీరమల్లు'కి పోటీగా వస్తున్న విజయ్ 'కింగ్‌డమ్'.!

రౌడీ హీరో విజయ్ దేవరకొండ కథానాయకుడిగా వస్తున్న తాజా చిత్రం కింగ్‌డమ్. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. గత నెల మే 30న విడుదల కావాల్సి ఉన్న ఈ చిత్రం పలు కారణాల వలన వాయిదా పడుతూ వస్తున్న విషయం తెలిసిందే. ఫస్ట్ టైం పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు వస్తుదంటూ పోస్ట్ పోన్ చేసుకున్నారు మేకర్స్ కానీ.. ఈ తేదీకి వీరమల్లు కూడా రాకపోవడంతో తేదీ వృధాగా పోయింది. ఆ తర్వాత ఇండియా పాకిస్థాన్ మధ్య పరిస్థితులు సరిగ్గా లేకపోవడంతో ఈ సినిమాను జూలై 04న తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. అయితే ఈ తేదీ కూడా క్యాన్సిల్ అవ్వడంతో తాజాగా మరో డేట్ ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. ఈ సినిమాను జూలై 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు సమాచారం. అయితే కింగ్‌డమ్ వచ్చే కంటే ఒకరోజే ముందే వీరమల్లు రాబోతుంది. హరిహర వీరమల్లుని జూలై 24న విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే రెండు సినిమాలకు గట్టి పోటి ఉండబోతుందని సమాచారం. కింగ్‌డమ్ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ మూవీలో హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నది. సత్యదేవ్ కీలకపాత్రలో నటిస్తున్నాడు. అనిరుధ్ రవిచంద్ర మ్యూజిక్ అందిస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్‌ను హైదరాబాద్, విశాఖపట్నం, కేరళ, శ్రీలంకలో చిత్రీకరించినట్లు సమాచారం.

# 120కోట్ల డీల్ వద్దనుకున్నాడు!



ఓటీటీ వల్ల థియేటర్ల వ్యవస్థ ప్రమాదంలో పడుతున్నదని, ప్రేక్షకులు సినిమాకు దూరమైపోతున్నారని అమీర్‌ఖాన్ గత కొంతకాలంగా అసంతృప్తిని వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. అందుకే తన తాజా చిత్రం 'సితారే జమీన్ పర్'ను ఓటీటీలో విడుదల చేసే ప్రసక్తే లేదని, థియేట్రికల్ రిలీజ్ అనంతరం యూట్యూబ్‌లో పే పర్ వ్యూ విధానంలో అందుబాటులో ఉంచుతానని ప్రకటించాడు. అమీర్ తీసుకున్న ఈ నిర్ణయం సంచలనంగా మారింది. ఓటీటీ సంస్థల్లో కూడా ఆందోళన వ్యక్తమవుతున్నది.

ఈ నేపథ్యంలో 'సితారే జమీన్ పర్' సినిమా విషయంలో అమీర్‌ఖాన్ దాదాపు 120 కోట్ల భారీ ఆఫర్‌ను తిరస్కరించారని తెలిసింది. ఈ సినిమా ఓటీటీ హక్కుల కోసం అమెజాన్ ప్రైమ్ ఆసక్తిని కనబరచిందట. అందుకోసం 120 కోట్ల భారీ డీల్‌ను ఆఫర్ చేసిందట. అయితే అమీర్‌ఖాన్ ఆ ఆఫర్‌ను తిరస్కరించారని, ఓటీటీల విషయంలో తన నిర్ణయంలో మార్పు ఉండదని చెప్పారని తెలిసింది. స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కించిన 'సితారే జమీన్ పర్' ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. అమీర్‌ఖాన్, జెనీలియా డిసౌజా కీలక పాత్రల్లో నటించారు.



# టాలీవుడ్ షేక్ చేసిన హీరోయిన్..

ఆమె మరెవరో కాదండి.. హీరోయిన్ జాన్వీ కపూర్. 27 ఏళ్ల వయసులో కోట్లాది ఆస్తులు సంపాదించింది. ధడక్ సినిమాత బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. మొదటి సినిమాతో నటిగా ప్రశంసలు అందుకుంది. కానీ ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అంతగా ఆకట్టుకోలేకపోయింది. మరాఠీలో బ్లాక్ బస్టర్ హిట్ అయిన సైరత్ సినిమాకు రీమేక్ ఇది. ఆ తర్వాత హిందీలో విభిన్నమైన కంటెంట్ కథలను ఎంచుకుంటూ నటిగా మంచి మార్కులు కొట్టేసింది. హిందీలో వరుస పెట్టి సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ఈ వయ్యారి.. ఇటీవలే టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన దేవర సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఇందులో తంగం పాత్రలో సహజ నటనతో కట్టిపడేసింది జాన్వీ. ప్రస్తుతం మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన పెద్ది చిత్రంలో నటిస్తుంది. డైరెక్టర్ బుచ్చిబాబు సన దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్ పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాతోపాటు మరోసారి ఎన్టీఆర్ సరసన దేవర 2లో కనిపించనుంది జాన్వీ. ఇవే కాకుండా అటు హిందీలోనూ బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరిస్తుంది. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటుంది జాన్వీ. ప్రస్తుతం ఈ అమ్మడు నెట్టింట షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి. ఇటీవల జాన్వీ ఎక్కువగా లేడీ ఓరియెంటెడ్ చిత్రాలను ఎంపిక చేసుకుంటుందని టాక్.

# అందంలోనే కాదు బాక్సింగ్‌లో తోపే..



ఆమె ఎవరో కాదు.. అందాల భామ రితిక సింగ్.. విక్టరీ వెంకటేష్ హీరోగా నటించిన గురు సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది వయ్యారి భామ రితిక సింగ్. ఈ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను కట్టిపడేసింది. తొలి సినిమానే అయినా.. ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది రితిక. ఇక అందాల భామ రితికా సింగ్ 16 డిసెంబర్ 1994న ముంబైలో జన్మించింది. నేడు ఈ ముద్దుగుమ్మ పుట్టిన రోజు. రితిక నటి మాత్రమే కాదు ఆమె గొప్ప మార్షల్ ఆర్టిస్ట్ కూడా.. చిన్నప్పటి నుంచి ఈ ముద్దుగుమ్మకు క్రీడలంటే మక్కువ ఎక్కువ. అంతే కాదు ఆమె బాక్సర్ కూడా.. అతను 2009లో ఆసియా ఇండోర్ గేమ్స్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. అలాగే సూపర్ ఫైట్ లీగ్‌ను గెలిచింది. దీని తరువాత, ఆమె సుధా కొంగర దర్శకత్వం వహించిన "ఇరుతి చూడ్" చిత్రంలో ప్రధాన పాత్రలో నటించడంతో నటిగా అరంగేట్రం చేసింది. అదే సినిమా గురు టైటిల్ తో తెలుగులో రీమేక్ అయ్యింది. మొదట్లో నటనపై ఆసక్తి లేని రితిక తన మొదటి సినిమాతోనే మంచి మార్కులు కొట్టేసింది. తొలి సినిమానే సంచలన విజయం సాధించింది. స్పోర్ట్స్ తో పాటు ఆమె సినిమాలలో నటించడానికి ఆసక్తిని చూపించింది. రజనీకాంత్, రాఘవ లారెన్స్, మాధవన్, విజయ్ సేతుపతి, దుల్కర్ సల్మాన్, విజయ్ ఆంటోని వంటి చాలా మంది నటుల చిత్రాలలో నటించింది ఈ చిన్నది. ఇక సోషల్ మీడియాలో రితిక షేర్ చేసే ఫోటోలు అభిమానులను కవ్విస్తుంటాయి.

# ఉత్కంఠమైన యాక్షన్ థ్రిల్లర్..
## ఒంటరిగా చూడలంటే గుండె ధైర్యం ఉండాల్సిందే..



ప్రస్తుతం ఓటీటీలో వివిధ జానర్ చిత్రాలు సినీప్రియులను ఆకట్టుకుంటున్నాయి. అలాగే పలు భాషలలో సూపర్ హిట్ అయిన సినిమాలను తెలుగులోకి డబ్ చేసి విడుదల చేస్తున్నారు. అలా రిలీజ్ అయిన సినిమాలు ఇప్పుడు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న సినిమా జాంబీ థ్రిల్లర్ సినిమా. దాదాపు ఒక గంట 58 నిమిషాల యాక్షన్ థ్రిల్లర్ సినిమా మిమ్మల్ని థ్రిల్ చేయడం ఖాయం. మనుగడ కోసం పోరాటాన్ని హైలైట్ చేసే థ్రిల్లర్ చిత్రం ఇది. ఊహించని మలుపు, యాక్షన్ సీన్స్ మిమ్మల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. ఈ చిత్రానికి 7.8 IMDb రేటింగ్ ఉంది. అలాంటి ఒక చిత్రం 'ట్రైన్ టు బుసాన్'. దక్షిణ కొరియా సినిమా ఇది. ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియో, జియో హాట్ స్టార్ లో అందుబాటులో ఉంది.

ట్రైన్ టు బుసాన్' అనేది 2016లో దక్షిణ కొరియాలో విడుదలైన చిత్రం. దర్శకుడు యోన్ చాంగ్ జోంబీ వైరస్ దాడి కారణంగా జరిగే సంఘటనల గురించి తెరకెక్కించారు. ఈ చిత్రం పూర్తిగా రైలులో జరిగే కథ. ఒక తండ్రి (కథానాయకుడు) తన చిన్న కూతురితో కలిసి తమ తల్లిని చూడటానికి రైలు ఎక్కుతాడు. కానీ రైలు బయలుదేరడానికి కొన్ని నిమిషాల ముందు, వైరస్ సోకిన ఒక మహిళ తెలియకుండానే రైలు ఎక్కుతుంది. ఆ మహిళ నుండి ఇన్ఫెక్షన్ కంపార్ట్‌మెంట్ అంతటా వ్యాపిస్తుంది. రైలు ముందుకు కదులుతున్న కొద్దీ, ప్రయాణీకులలో ఉద్రిక్తత పెరుగుతుంది.

తన కూతురిని రక్షించుకోవడానికి తండ్రి చేసే పోరాటం ఒక వైపు, గర్భవతి అయిన భార్య కోసం ఓ వ్యక్తి చేసే పోరాటమే ఇది.

ఇద్దరూ కలిసి పెరుగుతున్న జాంబీల గుంపుతో పోరాడుతుంటారు. ఈ చిత్రంలోని భావోద్వేగ సన్నివేశాలు మిమ్మల్ని ఆద్యంతం కట్టిపడేస్తాయి. త్యాగం, భయం, ఆశ, ప్రేమ అన్ని భావోద్వేగాలు ఉత్కంఠ కలిగిస్తాయి. 'ట్రైన్ టు బుసాన్' ప్రపంచవ్యాప్తంగా భారీ విజయాన్ని సాధించింది. ఇది ప్రపంచవ్యాప్తంగా రూ.841 కోట్లు వసూలు చేసింది. ఇక ఇప్పుడు ఓటీటీలో దూసుకుపోతుంది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com